

పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

Postal No: 3-78(D)-2026-2028

RNI APTEL 2013/54510



పల్లె వెలుగు వార్తకు స్పందన

Published From : KURNOOL circulated at Nandyal,Srikakulam,VishakaPatanam,Vijayanagaram,East Godavari ,West Godavari, Krishna, Guntur,Prakasam, Nellore,Chittoor, Kurnool,Kadapa,Anantapuram, Hyderabad

ఎడిటర్ : ఎం. మహేష్ యాదవ్ | సంపుటి -14 | సంచిక - 31 | పేజీలు - 08 | వెల - 05/- | శుక్రవారం 13-11-2026

పెట్టుబడులే లక్ష్యం..
అభివృద్ధే అజెండా



- వికేంద్రీకరణ ప్రణాళికలతో ప్రాంతాల వారీగా అభివృద్ధి
- పెట్టుబడుల సాధనలోనే కాదు... గ్రౌండింగ్‌లోనూ వేగమే మా లక్ష్యం
- భవిష్యత్ రంగాలకు ప్రాధాన్యమిస్తున్నాం
- ప్రధాని జన విశ్వాస్ పిలుపునకు అనుగుణంగా ఏపీలో పాలన
- నరేంద్ర మోదీ ద్వారానే వాటర్ గ్రిడ్ కల సాకారం

విశాఖపట్నం, నవంబర్ 12: వేగవంతమైన అభివృద్ధికి జాతీయ స్థాయిలో పెట్టుబడుల భద్రతా చట్టం చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కేంద్రాన్ని కోరారు. రెండు రోజుల 31వ సీఐఐ భాగస్వామ్య సదస్సును కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్‌తో కలిసి సీఎం చంద్రబాబు ప్రారంభించారు. విశాఖపట్నంలో గురువారం ప్రారంభమైన సీఐఐ భాగస్వామ్య సదస్సుకు హాజరైన వివిధ దేశాల పారిశ్రామిక ప్రతినిధులు, రాయబారులు, ప్రభుత్వ ప్రతినిధులను ఉద్దేశించి ముఖ్యమంత్రి ప్రసంగించారు. కొన్ని కీలక ప్రతిపాదనలు చేశారు. అలాగే రాష్ట్రంలో వివిధ రంగాల్లో జరుగుతోన్న అభివృద్ధిని పారిశ్రామికవేత్తలకు వివరించారు. పెట్టుబడులకు ఉన్న అవకాశాలను ముఖ్యమంత్రి తెలియజేశారు. ఏయే ప్రాంతాల్లో ఏయే రంగాలకు చెందిన పెట్టుబడులకు అవకాశం ఉందో ప్రజెంట్ చేశారు. దీంతో పాటు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పట్నుంచి జరిగిన ప్రగతిని సీఎం వివరించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు పెట్టుబడుల భద్రతకు సంబంధించి కీలక ప్రతిపాదనలు చేశారు. పెట్టుబడులు పెట్టే పారిశ్రామిక వేత్తల్లో నమ్మకం, ఉత్సాహం కల్పించేందుకు పారిశ్రామిక రాయితీలకు సంబంధించి ఎస్క్రో ఖాతాను తెరుస్తున్నామని చెప్పారు. దీంతో పాటు పెట్టుబడుల రక్షణ చట్టం చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. రాష్ట్రస్థాయిలో పెట్టుబడుల చట్టం చేసి కేంద్రానికి పంపుతామని... దాన్ని కేంద్రం ఆమోదించాలని కోరారు. జాతీయ స్థాయిలో కూడా పెట్టుబడుల భద్రతా చట్టాన్ని చేస్తే భారతదేశ అభివృద్ధి మరింత వేగంగా జరుగుతుందని సీఎం అభిప్రాయపడ్డారు. ప్రభుత్వాల మధ్య వైరుధ్యాలకు పెట్టుబడిదారులు బలికాకూడదని, వచ్చే పెట్టుబడులకు శాశ్వత భరోసా కల్పించేందుకు ఇన్వెస్ట్‌మెంట్ ప్రొటెక్షన్ యాక్ట్ అవసరమన్నారు. పెట్టుబడిదారులకు ప్రభుత్వంపై నమ్మకం, ఇచ్చిన హామీల అమలుపై భరోసా కల్పించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.

మిగతా 2లో



హైదరాబాద్ వేదికగా మార్స్ జీసీసీ
విస్తరణ..

- హైదరాబాద్‌లో మార్స్ జీసీసీ కేంద్రం ప్రారంభం
- మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా ప్రారంభోత్సవం
- జెన్‌పాక్ట్ భాగస్వామ్యంతో సరికొత్త కేంద్రం ఏర్పాటు
- త్వరలోనే వెయ్యి మంది నిపుణుల స్థాయికి విస్తరణ
- ఏఐ క్లౌడ్ ఇంజనీరింగ్‌పై ప్రధాన దృష్టి

హైదరాబాద్ నగరం గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లకు (జీసీసీ) ప్రధాన కేంద్రంగా ఎదుగుతున్న క్రమంలో మరో ప్రముఖ అంతర్జాతీయ సంస్థ ఇక్కడ తన కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. ప్రఖ్యాత సంస్థ 'మార్స్' (మీఠీం),

మిగతాది 2లో

లెజెండ్ స్థానంలో మరో లెజెండ్ రావాలి

- ఎన్విడియా సీఈవో బాధ్యతలు టిమ్ కుక్ చేపట్టాలన్న ట్రంప్
- జెన్సన్ హువాంగ్ స్థానంలో కుక్ మాత్రమే సరైన ప్రత్యామ్నాయమని వ్యాఖ్య
- వివాదాల నేపథ్యంలో ఎన్విడియా సీఈవో పదవికి జెన్సన్ హువాంగ్ రాజీనామా
- ప్రస్తుతం ఎన్విడియా తాత్కాలిక సీఈవోగా వ్యవహరిస్తున్న కొలెట్ క్రెస్
- యాపిల్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా కొనసాగుతున్న టిమ్ కుక్



ప్రముఖ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) చిప్ తయారీ దిగ్గజ సంస్థ ఎన్విడియా (చీజఅఎఱు) నూతన సీఈవోగా యాపిల్ మాజీ చీఫ్ టిమ్ కుక్ బాధ్యతలు చేపట్టాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సూచించారు. ఎన్విడియా వ్యవస్థాపకుడు,

మరో 79 డయాలసిస్
కేంద్రాలకు వేగం

- నిమ్స్‌పై ఒత్తిడి తగ్గించేందుకు సనత్‌నగర్ టిమ్స్ వినియోగం
- మరో 79 డయాలసిస్ కేంద్రాల పనులు త్వరగా పూర్తి చేయాలి
- మూడేళ్లలో 13,401 వైద్య సిబ్బంది నియామకాలు పూర్తి
- మరో 5,640 వైద్య సిబ్బంది నియామక ప్రక్రియ కొనసాగుతోంది




హైదరాబాద్, నవంబర్ 12: వచ్చే ఏడాది జూన్ 2వ తేదీ నాటికి అల్వాల్, ఎల్‌బీనగర్ టిమ్స్‌లు, వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, నిమ్స్ విస్తరణ పనులు పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. వచ్చే ఏడాది డిసెంబరు నాటికి నూతన ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణ పనులు పూర్తి చేసి, ప్రజలకు వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీలోని బోధి పెవిలియన్‌లో మంత్రి దామోదర రాజనర్సింహతో

మిగతాది 2లో

ఏపీ లిక్కర్
కేసులో కీలక మలుపు..

- ఏపీ లిక్కర్ కేసులో కీలక పరిణామం
- నిందితులు రాజ్ కసిరెడ్డి, వాసుదేవరెడ్డి బెయిల్ రద్దుకు పిటిషన్
- తెలంగాణ హైకోర్టును ఆశ్రయించిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్
- సాక్షులను ప్రభావితం చేస్తారనే ఆందోళన వ్యక్తం చేసిన ఈడీ



4 కార్పొరేషన్లు..
19 మున్సిపాలిటీలకు ఎన్నికలు

ఏపీలో 23 మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల ఎన్నికలకు నోటిఫికేషన్

- నవంబర్ 26న పోలింగ్.. 30న ఫలితాలు
- అమల్లోకి వచ్చిన ఎన్నికల కోడ్

ఆంధ్రప్రదేశ్ లో పెండింగ్‌లో ఉన్న కొన్ని పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) నగారా మోగించింది. రాష్ట్రంలోని 4 నగరపాలక సంస్థలు, 19 మున్సిపాలిటీలు, నగర పంచాయతీలకు సంబంధించి ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా ఈరోజు షెడ్యూల్ విడుదల చేశారు. ఈ నోటిఫికేషన్ వెలువడటంతో సంబంధిత పురపాలక ప్రాంతాల్లో ఎన్నికల ప్రవర్తనా నియమావళి (మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్) తక్షణమే అమల్లోకి వచ్చింది. ఎన్నికల సంఘం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం... నవంబర్ 14 నుంచి 16 వరకు నామినేషన్లను స్వీకరిస్తారు. నవంబర్ 17న నామినేషన్ల పరిశీలన ఉంటుంది. అభ్యర్థుల ఉపసంహరణకు నవంబర్ 19 వరకు గడువు ఇచ్చారు.

మిగతాది 2లో

ఇందిరమ్మ టవర్ల నిర్మాణానికి భూమిపూజ

- క్యూర్ పరిధిలో మరో మూడు విడతల్లో ఇళ్ల మంజూరు
- 23 నియోజకవర్గాల్లో పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు
- కుల, మత, పార్టీల భేదాలు లేకుండా లబ్ధిదారుల ఎంపిక
- లబ్ధిదారుల ఆనందబాష్పాలే ప్రజా ప్రభుత్వానికి ఆశీస్సులు



శ్రీకాళహస్తి ఆలయంలోని అన్నప్రసాద పోటులో
అగ్నిప్రమాదం...

- నెయ్యి ఒలికిపడటం వల్ల చెలరేగిన మంటలు
- భయంతో పరుగులు తీసిన భక్తులు
- సకాలంలో స్పందించి మంటలను అదుపుచేసిన అగ్నిమాపక సిబ్బంది

2లో

ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో కాసేపటి క్రితం అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఆలయ ప్రాంగణంలోని దక్షిణ గోపురం సమీపంలో ఉన్న అన్నప్రసాద పోటులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. స్వామివారికి లడ్డు, వడ,

2047 డెడ్‌లైన్ కాదు..
నిరంతర లక్ష్యం

- వికసిత భారత్ లక్ష్యం అందుబాటులోనే ఉందన్న ప్రధాని మోదీ
- 2047 అనేది డెడ్‌లైన్ కాదు, నిరంతర లక్ష్య సాధన మార్గమని వెల్లడి
- దేశ విజయాలను ప్రపంచానికి చాటిచెప్పాలని మీడియాకు పిలుపు



వికసిత భారత్' లక్ష్యం మనకు పూర్తిగా అందుబాటులోనే ఉందని, ఇటీవలి సంవత్సరాలలో దేశం సాధించిన విజయాలే దీనికి నిదర్శనమని ప్రధాని నరేంద్ర మోదీ ధీమా వ్యక్తం చేశారు. 2047వ సంవత్సరాన్ని మనం వేచి చూడాల్సిన డెడ్‌లైన్‌గా కాకుండా, ఆ లక్ష్యం దిశగా నిరంతరం పురోగతి సాధించాల్సిన మార్గంగా చూడాలని ఆయన స్పష్టం చేశారు. నేడు బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ ఆధ్వర్యంలో పార్టీ ప్రధాన కార్యాలయంలో జరిగిన 'దీపావళి మిలన్ సమారోహ్' కార్యక్రమంలో ప్రధాని మోదీ ప్రసంగించారు.

మిగతాది 2లో

హైదరాబాద్ వేదికగా మార్స్ జీసీసీ విస్తరణ..

సంస్థ 'మార్స్' (మీఖీతీం), ఐటీ సేవల సంస్థ 'జెన్‌పాక్ట్' (+వఅజూఖీష్) భాగస్వామ్యంతో ఏర్పాటు చేసిన సరికొత్త గ్లోబల్ కేపబిలిటీ సెంటర్‌ను గురువారం తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు అధికారికంగా ప్రారంభించారు. ఈ సరికొత్త కేంద్రం ప్రస్తుతం 60,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో కార్యకలాపాలు మొదలుపెట్టింది. ప్రారంభ దశలో భాగంగా 400 నుంచి 525 మంది జెన్‌పాక్ట్ ఉద్యోగులతో కార్యకలాపాలు సాగనున్నాయి. భవిష్యత్తులో ఈ కేంద్రాన్ని మరింత విస్తరించేందుకు సంస్థ ప్రణాళికలు సిద్ధం చేసింది. రాబోయే కాలంలో మరో 70,000 చదరపు అడుగుల స్థలాన్ని జోడించి, ఉద్యోగుల సంఖ్యను దాదాపు 1,000 మంది మార్స్ అసోసియేట్స్ స్థాయికి విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ కేంద్రం ప్రధానంగా అత్యాధునిక సాంకేతిక సేవలపై దృష్టి సారించనుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ూ×), సాఫ్ట్‌వేర్ అండ్ క్లౌడ్ ఇంజనీరింగ్, ఆటోమేషన్, డేటా అండ్ అనలిటిక్స్ వంటి కీలక టెక్నాలజీ విభాగాల్లో హైదరాబాద్ కేంద్రం నుంచి గ్లోబల్ సేవలు అందనున్నాయి. అంతర్జాతీయ మార్కెట్ అవసరాలకు అనుగుణంగా సాంకేతిక పరిష్కారాలను అందించడంలో ఈ విభాగం కీలక పాత్ర పోషించనుంది. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. స్నికర్స్, ఎం అండ్ ఎమ్స్, పెడిగ్రీ, రాయల్ కెనైన్ వంటి ప్రపంచ ప్రఖ్యాత బ్రాండ్ల ద్వారా మార్స్ సంస్థ ప్రజలకు సుపరిచితమని పేర్కొన్నారు. అంతటి గుర్తింపు ఉన్న సంస్థ తమ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ ఏర్పాటు కోసం హైదరాబాద్ నగరాన్ని ఎంచుకోవడం హర్షణీయమని తెలిపారు. తెలంగాణలో ఉన్న అనుకూల పారిశ్రామిక వాతావరణం, ప్రతిభావంతులైన మానవ వనరులు ఐటీ రంగ విస్తరణకు చక్కటి అవకాశాలను కల్పిస్తున్నాయని మంత్రి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మార్స్ మరియు జెన్‌పాక్ట్ బృందాలకు ఆయన అభినందనలు తెలియజేశారు.



ఇందిరమ్మ టవర్ల నిర్మాణానికి భూమిపూజ

ఈ రోజు రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం జల్ పల్లి మరియు రాజేంద్రనగర్ మండలం మైలార్‌దేవపల్లిలో సహచర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ణబఽఽఅశ్రీశ్రీఖ గాతీఅఽష్ట్రుతీ ఢీఖఎబ గారు , ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖా ఉన్నతాధికారులు, లబ్దిదారులతో కలిసి ఇందిరమ్మ ఇండ్ల టవర్స్ నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగింది. అదే వేదికగా ఆన్లైన్ లో ఈ – లాటరీ ద్వారా లబ్ధిదారులకు ఏబ్లాక్ లో ఏప్లాట్ వచ్చిందో తెలియజేసీ, ఇళ్ల పట్టాల మంజూరు పత్రాలను అందించడం జరిగింది.



రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ఓ నిరంతర ప్రక్రియగా సాగుతుంది. గత బిఆర్ఎస్ ప్రభుత్వం లక్షల కోట్లు అప్పులు చేసి నెత్తిన పెట్టి పోయినా, ఎల్ నినో వంటి ప్రకృతి విపత్తులు వచ్చినా ఈ పథకం ఆగదు. నిరుపేదల ఆత్మగౌరవమే ఆలంబనగా క్యూర్ పరిధిలోని కోట్లాది రూపాయల విలువచేసే ప్రాంతాల్లో శంకుస్థాపనలు పూర్తిచేసుకున్న ఇందిరమ్మ టవర్స్ నిర్మాణాలను వచ్చే దీపావళికల్లా పూర్తి చేస్తాం. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో లబ్దిదారులు ఆ ఇళ్లలో దీపావళి జరుపుకోవాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నాం. పేదల జీవితాశయమైన సొంత ఇంటి కలను ప్రభుత్వం నెరవేరుస్తుంది. క్యూర్ పరిధిలో మరో మూడు విడతలు కూడా ఇళ్లు మంజూరు చేస్తాం.క్యూర్ పరిధిలోని 23 నియోజకవర్గాలలో ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు పారదర్శకంగా, కులమతాలు, పార్టీల బేధాలు లేకుండా కేటాయింపు జరుగుతోంది. ఇళ్లు పొందిన లబ్దిదారులు కంట ఆనందబాష్పాలు చూస్తుంటే ఈ ప్రభుత్వానికి, తమకు ఇంతకంటే ఇంకేం కావాలనిపిస్తుంది. వారి స్పందన చూస్తే కళ్లు చెమరుస్తున్నాయి. వారి ఆనందభాష్పాలే ప్రజాప్రభుత్వానికి ఆశీస్సులు.

మరో 79 డయాలసిస్ కేంద్రాలకు వేగం

ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీలోని బోధి పెవిలియన్‌లో మంత్రి దామోదర రాజనర్సింహతో కలిసి ముఖ్యమంత్రి ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించి వైద్యారోగ్య శాఖకు సంబంధించిన పలు అంశాలపై సమీక్షించారు. టిమ్స్‌లు, వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, నిమ్స్ విస్తరణ, నూతన ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణ పనులతో పాటు ఆయా ఆసుపత్రులకు అవసరమైన పరికరాల కొనుగోలు, వైద్యులు, సిబ్బంది నియామకాలను ఏకకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు.

30 వేల నుంచి 38 వేలకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో పడకలు

ప్రజారోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని సీఎం తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో పడకల సంఖ్యను 30 వేల నుంచి 38 వేలకు పెంచామని చెప్పారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద ఒక్కో కుటుంబానికి అందించే వైద్య చికిత్సల పరిమితిని రూ. 5 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచిన విషయాన్ని గుర్తు చేశారు.

టిమ్స్‌లలో ఏకీకృత నియామక విధానం

సనత్‌నగర్, అల్వాల్, ఎల్‌బీనగర్ టిమ్స్‌లలో వైద్యులు, ఇతర సిబ్బంది నియామకాలను ఏకీకృత విధానంలో చేపట్టాలని సీఎం ఆదేశించారు. వైద్య సేవల అవసరాలకు అనుగుణంగా మూడు టిమ్స్‌ల మధ్య వైద్యులు, సిబ్బంది బదిలీలు జరిగేలా విధానం రూపొందించాలని సూచించారు.

ఆసుపత్రుల నిర్వహణ, పారిశుద్ధ్య సిబ్బంది నియామకాలను ఔట్‌సోర్సింగ్ విధానంలో చేపట్టాలని సూచించారు. టిమ్స్‌ల పర్యవేక్షణకు గ్రూప్-1 అధికారులను నియమిస్తామని తెలిపారు. నిర్వహణ, పారిశుద్ధ్య సిబ్బందిపై పర్యవేక్షణకు విశ్రాంత సైనికాధికారులను నియమించాలని సూచించారు. వైద్యేతర నిర్వహణ బాధ్యతలకు ప్రత్యేక సిబ్బంది ఉంటే వైద్యులు పూర్తిగా వైద్య సేవలపైనే దృష్టి సారించగలరని సీఎం పేర్కొన్నారు.

నిమ్స్‌పై ఒత్తిడి తగ్గించేందుకు సనత్‌నగర్ టిమ్స్ వినియోగం

నిమ్స్‌లో శస్త్రచికిత్సలకు ఎక్కువ సమయం పడుతున్న నేపథ్యంలో సనత్‌నగర్ టిమ్స్‌ను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. నిమ్స్‌లో పడకలు అందుబాటులో లేకపోయినా, శస్త్రచికిత్సలకు ఆలస్యం అవుతున్నా సనత్‌నగర్ టిమ్స్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ అంశంపై వైద్యారోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి, నిమ్స్, టిమ్స్ డైరెక్టర్లు నిరంతరం సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. టిమ్స్‌లలో వైద్యుల నియామకాలు పూర్తయ్యే వరకు అవసరమైతే బయటి వైద్యులను నియమించుకోవాలని, ఇందుకు అవసరమైన నిధులను వెంటనే విడుదల చేస్తామని సీఎం తెలిపారు. వైద్యులు, సిబ్బంది నియామక ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు.

మరో 79 డయాలసిస్ కేంద్రాలు త్వరగా అందుబాటులోకి

అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్తగా 16 డయాలసిస్ కేంద్రాలను ఏర్పాటు చేశామని సీఎం తెలిపారు. నిర్మాణంలో ఉన్న మరో 79 డయాలసిస్ కేంద్రాల పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. టిమ్స్‌లతో పాటు వైద్య కళాశాలలు, నర్సింగ్ కళాశాలల నిర్మాణ పనులు, పరికరాల కొనుగోలు ప్రక్రియను కూడా ఏకకాలంలో పూర్తి చేయాలని సూచించారు. ఇందుకోసం సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు, సిబ్బంది హాజరును కృత్రిమ మేధ పర్యవేక్షణతో కూడిన బయోమెట్రిక్ విధానం ద్వారా నమోదు చేయాలని సూచించారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో పెరిగిన రోగుల సంఖ్య

ప్రభుత్వ ఆసుపత్రుల్లో బహిర్గత రోగుల సంఖ్య 7 కోట్ల నుంచి 9 కోట్లకు పెరగడం, ఆసుపత్రుల్లో చేరి చికిత్స పొందుతున్న వారి సంఖ్య 23 లక్షల నుంచి 24.30 లక్షలకు పెరగడంపై ముఖ్యమంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్ర బడ్జెట్‌లో ఆరోగ్య రంగానికి గతంలో సగటున 3.9 శాతం నిధులు కేటాయించగా, గత మూడేళ్లుగా సగటున 4.8 శాతం నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు.

మూడేళ్లలో 13,401 వైద్య సిబ్బంది నియామకాలు

గత మూడేళ్లలో వైద్యులు, నర్సులు, ఏఎన్ఎంలు, పారామెడికల్ సిబ్బంది కలిపి 13,401 నియామకాలు పూర్తి చేశామని సీఎం తెలిపారు. మరో 5,640 నియామకాల ప్రక్రియ కొనసాగుతోందన్నారు. ప్రజారోగ్యానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, వైద్యారోగ్య శాఖకు అవసరమైన నిధులను ఎంత మొత్తమైనా విడుదల చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

2047 డెడ్‌లైన్ కాదు.. నిరంతర లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, కేంద్ర మంత్రి జేపీ నడ్డా తదితర సీనియర్ నేతలు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. "భారత్ నేడు సాధిస్తున్న విజయాల దృష్ట్యా, వికసిత భారత్ లక్ష్యం మనకు అందనంత దూరంలో లేదు" అని అన్నారు. సాంకేతిక, మౌలిక సదుపాయాల రంగాల్లో దేశం సాధించిన ప్రగతిని ఆయన ఉదహరించారు. "ఒకప్పుడు ఊహించడానికే కష్టంగా ఉన్న మైలురాళ్లను భారత్ ఇప్పుడు అందుకుంటోంది. చంద్రుడి దక్షిణ ధ్రువంపై ల్యాండర్‌ను దింపి భారత్ చరిత్ర సృష్టిస్తుందని, ప్రపంచంలోనే రెండో అతిపెద్ద మొబైల్ తయారీదారుగా ఎదుగుతుందని ఎవరైనా ఊహించారా?

గత 12 ఏళ్లలోనే ప్రపంచంలో మూడో అతిపెద్ద స్టార్టప్ వ్యవస్థను నిర్మించుకున్నాం. మన యూపీఐ నేడు ప్రపంచంలోనే అతిపెద్ద రియల్ టైమ్ పేమెంట్ సిస్టమ్‌గా నిలిచింది. ఇవన్నీ సాధించగలిగినప్పుడు, వికసిత భారత్ కలను కూడా మనం కచ్చితంగా సాకారం చేసుకోగలం. చీనాబ్ నదిపై ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైల్వే ఆర్చ్ బ్రిడ్జి నిర్మిస్తారని ఎవరు భావించారు?" అని ప్రధాని పేర్కొన్నారు.

గత 12 ఏళ్లలో మౌలిక సదుపాయాల అభివృద్ధిలో వచ్చిన మార్పును ఆయన ఉదహరించారు. "మిత్రులారా.. 12 ఏళ్ల క్రితం నాలుగు లేన్ల రహదారి నిర్మాణం కూడా పెద్ద విజయంగా భావించేవారని గుర్తుంచుకోండి. నేను ముఖ్యమంత్రిగా ఉన్న తొలి రోజుల్లో గ్రామాలకు వెళితే, కరవు పనుల్లో భాగంగా మా ఊరికి కనీసం ఒక రోడ్డు వేయించండి సారూ అని వినతిపత్రాలు ఇచ్చేవారు" అని ఆయన గుర్తుచేసుకున్నారు.

పేదరిక నిర్మూలన విషయంలో ప్రభుత్వాల వైఖరిలో వచ్చిన మార్పును కూడా మోదీ వివరించారు. "ఒకప్పుడు ప్రతి నాయకుడు ఎర్రకోట నుంచి పేదరికాన్ని నిర్మూలిస్తామని నినదించేవారు. అది ఒక మంత్రంలా ఉండేది. ప్రతి ఎన్నికలోనూ పేదరికాన్ని పోగొడతామని హామీలు ఇచ్చేవారు. కానీ నేడు, పేదలు స్వయంగా పేదరికం నుంచి బయటపడుతున్నారు. పేదరికం తగ్గుముఖం పట్టడం మనం చూస్తున్నాం" అని తెలిపారు.

వికసిత భారత్ లక్ష్యంపై మాట్లాడుతూ, ప్రధాని స్వాతంత్ర్య ఉద్యమాన్ని ఉదాహరణగా చూపారు. "సంపూర్ణ స్వాతంత్ర్యం అనేది ఒకటి రెండు రోజుల్లో సాధ్యపడలేదు. క్రమంగా చిన్న చిన్న లక్ష్యాలను నిర్దేశించుకుని సాధించడం ద్వారా ప్రజల్లో విశ్వాసం పెరిగింది. అదే విశ్వాసం ఇప్పుడు దేశ ప్రజల్లో కనిపిస్తోందని, అదే మనల్ని వికసిత భారత్ లక్ష్యం వైపు నడిపిస్తుంది" అని పేర్కొన్నారు.

భారతదేశ విజయగాథలను ప్రపంచానికి తెలియజేయడంలో మీడియా కీలక పాత్ర పోషించాలని ప్రధాని విజ్ఞప్తి చేశారు. "21వ శతాబ్దంలో కమ్యూనికేషన్ అనేది అతిపెద్ద బలం. మనకు యువ జనాభా, ప్రతిభ, టెక్నాలజీ, చౌకైన డేటా ఉన్నాయి. అన్నింటికంటే ముఖ్యంగా ప్రపంచానికి చెప్పడానికి మన దగ్గర ఒక అద్భుతమైన కథ 'ఇండియా స్టోరీ' ఉంది.

నా 'మన్ కీ బాత్' కార్యక్రమం ద్వారా దేశ ప్రజల విజయాలకు నేను నిరంతరం ఒక వేదిక కల్పిస్తున్నాను. భారత మీడియా కూడా దేశ విజయాలను చాటిచెప్పే కథనాలపై పనిచేసి, వాటిని ముందుకు తీసుకెళ్లాలి. ఇది దేశానికి చేసే గొప్ప సేవ అవుతుంది" అని ప్రధాని కోరారు. అనంతరం దీపావళి, నవరాత్రి, ఛత్ పూజ పండుగల సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

ఏపీ లిక్కర్ కేసులో కీలక మలుపు..

(మొదటి పేజీ తరువాయి)

ఆంధ్రప్రదేశ్ లిక్కర్ కేసు దర్యాప్తు ముమ్మరమవుతున్న తరుణంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ప్రధాన నిందితులుగా ఉన్న రాజ్ కసిరెడ్డి, దొంతిరెడ్డి వాసుదేవరెడ్డిలకు మంజూరైన బెయిల్‌ను రద్దు చేయాలని కోరుతూ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) తెలంగాణ హైకోర్టును ఆశ్రయించింది. ప్రస్తుతం బెయిల్‌పై ఉన్న నిందితులు కేసు దర్యాప్తును ప్రభావితం చేసే అవకాశం ఉందని ఈడీ తన పిటిషన్‌లో ఆందోళన వ్యక్తం చేసింది. ప్రధానంగా సాక్షులను ప్రలోభపెట్టడం లేదా బెదిరించడం ద్వారా విచారణకు ఆటంకం కలిగించే ప్రమాదం ఉందని న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లింది. నిందితులు బయట ఉండటం దర్యాప్తు సజావుగా సాగడానికి ఆటంకంగా మారుతుందని ఈడీ పేర్కొంది. ఏపీ లిక్కర్ కేసుకు సంబంధించిన మనీలాండరింగ్ ఆరోపణలపై ఈడీ ఇప్పటికే లోతైన విచారణ జరుపుతోంది. ఈ క్రమంలో నిందితుల బెయిల్‌ను రద్దు చేయాలని కోరుతూ న్యాయస్థానాన్ని ఆశ్రయించడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈడీ దాఖలు చేసిన ఈ పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు త్వరలోనే విచారణ చేపట్టనుంది.

శ్రీకాళహస్తి ఆలయంలోని అన్నప్రసాద పోటులో అగ్నిప్రమాదం..

(మొదటి పేజీ తరువాయి)

ఆలయ ప్రాంగణంలోని దక్షిణ గోపురం సమీపంలో ఉన్న అన్నప్రసాద పోటులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. స్వామివారికి లడ్డు, వడ, అన్నప్రసాదాలు తయారు చేస్తున్న సమయంలో ఈ ప్రమాదం జరగడంతో... పోటు నుంచి భారీగా అగ్నికీలలు, దట్టమైన పొగ ఎగసిపడ్డాయి. నెయ్యి ఒలికిపడటం వల్ల మంటలు చెలరేగినట్టు ప్రాథమికంగా తెలుస్తోంది. ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో పోటులో ప్రసాదాలు తయారు చేస్తున్న సిబ్బందితో పాటు పరిసరాల్లో ఉన్న భక్తులు తీవ్ర భయాందోళనకు గురై పరుగులు తీశారు. సమాచారం అందిన వెంటనే ఆలయ సిబ్బంది, అగ్నిమాపక సిబ్బంది రంగంలోకి దిగి మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకొచ్చారు. ప్రమాదం మరింత విస్తరించకుండా ముందస్తు జాగ్రత్త చర్యగా సమీపంలోని మండపాలకు విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి ప్రాణనష్టం లేదా గాయాలు కాకపోవడంతో ఆలయ వర్గాలు, భక్తులు ఊపిరి పీల్చుకున్నారు. ప్రమాద విషయం తెలిసిన వెంటనే ఆలయ ఈవో, ట్రస్ట్ బోర్డు చైర్మన్ ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ప్రమాదం కారణంగా ప్రసాదాల తయారీని తాత్కాలికంగా నిలిపివేశారు. ప్రమాదానికి గల పూర్తి కారణాలపై అధికారులు ఆరా తీస్తున్నారు.

4 కార్పొరేషన్లు.. 19 మున్సిపాలిటీలకు ఎన్నికలు

(మొదటి పేజీ తరువాయి)



నవంబర్ 17న నామినేషన్ల పరిశీలన ఉంటుంది. అభ్యర్థుల ఉపసంహరణకు నవంబర్ 19 వరకు గడువు ఇచ్చారు. అనంతరం నవంబర్ 26న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తారు. నవంబర్ 30న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను వెల్లడిస్తారు. గతంలో న్యాయపరమైన వివాదాలు, వార్డుల పునర్విభజన కారణాలతో ఈ 23 పట్టణ స్థానిక సంస్థలకు ఎన్నికలు నిలిచిపోయాయి. ఇటీవల హైకోర్టులో న్యాయపరమైన అడ్డంకులు తొలగిపోవడం, రిజర్వేషన్ల ప్రక్రియ కూడా కొలిక్కి రావడంతో ఎన్నికల నిర్వహణకు మార్గం సుగమమైంది. ఈ ఎన్నికల ద్వారా శ్రీకాకుళం, కాకినాడ, రాజమండ్రి, మంగళగిరి-తాడేపల్లి కార్పొరేషన్లలోని 260 డివిజన్లతో పాటు, 19 మున్సిపాలిటీలు, నగర పంచాయతీల పరిధిలోని 749 వార్డులకు ప్రజాప్రతినిధులను ఎన్నుకోనున్నారు.

లెజెండ్ స్థానంలో మరో లెజెండ్ రావాలి

(మొదటి పేజీ తరువాయి)

బాధ్యతలు చేపట్టాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సూచించారు. ఎన్విడియా వ్యవస్థాపకుడు, సీఈఓ జెన్సన్ హువాంగ్ తన పదవికి ఆకస్మికంగా రాజీనామా చేసిన నేపథ్యంలో ట్రంప్ చేసిన ఈ వ్యాఖ్యలు అంతర్జాతీయ టెక్ వర్గాల్లో తీవ్ర ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. తన అధికారిక సోషల్ మీడియా వేదిక 'ట్రూత్ సోషల్' ద్వారా ట్రంప్ ఈ ప్రతిపాదన చేశారు. జెన్సన్ హువాంగ్ ఎన్విడియాను అగ్రగామిగా తీర్చిదిద్దిన తీరును ప్రశంసించిన ట్రంప్.. "ఒక లెజెండ్ స్థానాన్ని మరో లెజెండ్ మాత్రమే భర్తీ చేయగలదు" అని పేర్కొన్నారు. ఆ స్థానానికి టిమ్ కుక్ సరైన వ్యక్తి అని ట్రంప్ అభిప్రాయపడ్డారు. వివాహేతర సంబంధాల ఆరోపణలు రావడంతో జెన్సన్ హువాంగ్ నేడు తక్షణమే అమల్లోకి వచ్చేలా ఎన్విడియా ప్రెసిడెంట్, సీఈవో అలాగే డైరెక్టర్ల బోర్డు సభ్యత్వానికి రాజీనామా చేశారు. చైనా ఇంటెలిజెన్స్‌తో సంబంధాలు ఉన్నట్లు అమెరికా నిఘా వర్గాలు అనుమానిస్తున్న మెగాస్పీడ్ మాజీ ఎగ్జిక్యూటివ్, చైనా వ్యాపారవేత్త ఆలిస్ హువాంగ్ (హువాంగ్ లే)తో వివాహేతర సంబంధం నెరిపినట్లు వచ్చిన ఆరోపణలు వివాదాస్పదమయ్యాయి. దీనిపై ఎన్విడియా స్వతంత్ర దర్యాప్తు ప్రారంభించగా, హువాంగ్ తన తప్పును అంగీకరిస్తూ క్షమాపణలు చెప్పారు. అయితే సంస్థ రహస్యాలు గానీ, అమెరికా జాతీయ భద్రత గానీ ప్రమాదంలో పడలేదని ఎన్విడియా స్పష్టం చేసింది. ఆమె గూఢచారి అనే విషయం తనకు తెలియదన్న హువాంగ్ వివరణను తాను నమ్ముతున్నట్లు ట్రంప్ గతంలోనే పేర్కొన్నారు. హువాంగ్ రాజీనామా అనంతరం ఎన్విడియా యాజమాన్యం తదుపరి చర్యలను వేగవంతం చేసింది. సంస్థలో సుదీర్ఘకాలంగా చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ (జఖీఓ)గా సేవలందిస్తున్న కొలెట్ క్రెస్‌ను తాత్కాలిక సీఈవోగా నియమించింది. శాశ్వత సీఈవో ఎంపిక కోసం సంస్థ అంతర్గతంగా ఉన్నవారితో పాటు బయటి వ్యక్తులను కూడా పరిశీలిస్తోంది. మరోవైపు టిమ్ కుక్ సుమారు 15 ఏళ్ల పాటు యాపిల్ సీఈవోగా పనిచేసి ఈ ఏడాది సెప్టెంబర్ లో ఆ బాధ్యతల నుంచి తప్పుకున్నారు. అనంతరం జాన్ టెర్నస్ యాపిల్ సీఈవోగా బాధ్యతలు స్వీకరించగా, కుక్ ప్రస్తుతం కంపెనీ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు.

పెట్టుబడులే లక్ష్యం.. అభివృద్ధే అజెండా

ఈ సదస్సులో వచ్చే పెట్టుబడులతో కలిపి ఇప్పటివరకు రాష్ట్రానికి రూ.32 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించినట్టవుతుందని ముఖ్యమంత్రి వెల్లడించారు. పారిశ్రామిక ప్రోత్సాహకాలను ఎస్క్రో ఖాతా ద్వారా అందించడం వల్ల వాటి చెల్లింపుల్లో పారదర్శకత, విశ్వసనీయత పెరుగుతాయని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధికి భవిష్యత్తులో ప్రపంచవ్యాప్తంగా కీలకంగా మారనున్న సాంకేతిక, పారిశ్రామిక రంగాలను ప్రాధాన్యంగా తీసుకున్నామని చంద్రబాబు వివరించారు. రేర్ ఎర్త్ మాగ్నెట్స్, స్టీల్ ఉత్పత్తి, సోలార్ వేఫర్లు, సౌర విద్యుత్తు, బ్యాటరీ ఎనర్జీ రంగాల్లో పెద్దఎత్తున అవకాశాలను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. క్రిటికల్ మినరల్ మిషన్, స్టీల్ పాలసీ, సోలార్ మిషన్, రక్షణ రంగంలో ఆత్మనిర్భరత, అంతరిక్ష రంగానికి స్పేస్ విజన్, సెమీకండక్టర్ మిషన్, లాజిస్టిక్స్ పాలసీ, క్వాంటం టెక్నాలజీ, గ్రీన్ హైడ్రోజన్, మారిటైమ్ రంగాల అభివృద్ధికి కార్యాచరణ చేపట్టామని చెప్పారు. అమరావతిలో క్వాంటం కంప్యూటర్ ఏర్పాటు చేయడంతో పాటు, క్వాంటం పరికరాలను మేడ్ ఇన్ అమరావతి బ్రాండుతో తయారు చేసేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. పౌర అవసరాలు, రక్షణ రంగ అవసరాలకు ఉపయోగపడే డ్రోన్ల తయారీ కోసం ప్రత్యేకంగా డ్రోన్ సిటీ ఏర్పాటు చేస్తున్నామని, ఇప్పటికే మారుమూల ప్రాంతాలకు డ్రోన్ల ద్వారా ఔషధాలను రవాణా చేస్తున్నామని వెల్లడించారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో పెట్టుబడులను ఆకర్షించి ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ స్థాయి ఉద్యానవన ఉత్పత్తుల కేంద్రంగా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి చెప్పారు. రాష్ట్రంలో 25 సెక్టోరల్ పార్కులను ఏర్పాటు చేస్తున్నామని, తిరుపతిని గ్లోబల్ సెమీకండక్టర్ చిప్ డిజైన్ కేంద్రంగా అభివృద్ధి చేయనున్నామని తెలిపారు. పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్యాలు, మౌలిక సదుపాయాలను ఒకే చోట అందుబాటులోకి తెచ్చేలా ప్రణాళికలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు.

59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు..

పాణ్యం నవంబర్ 12 పల్లె వెలుగు : పాణ్యం శాఖా గ్రంథాలయం ఆధ్వర్యంలో నవంబర్



14 నుంచి 20 వరకు 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించనున్నట్లు గ్రంథాలయాధికారిణి భాగవతుల భాగ్యలక్ష్మి తెలిపారు.వారోత్సవాల్లో భాగంగా పుస్తక ప్రదర్శన, ప్రముఖుల స్మరణ, వ్యాసరచన, చిత్రలేఖనం, క్విజ్ పోటీలు నిర్వహించడంతో పాటు నవంబర్ 20న ముగింపు సమావేశంలో విజేతలకు బహుమతులు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులు, మహిళలు, పుస్తక ప్రియులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

దొర్నిపాడు శాఖ గ్రంథాలయం నందు 59వ జాతీయ గ్రంథాల వారోత్సవాలు



దొర్నిపాడు, నవంబర్ 12 (పల్లెవెలుగు): మండల కేంద్రమైన దొర్నిపాడు గ్రామంలోని శాఖ గ్రంథాలయంలో ఈ నెల 14 నుంచి 20వ తేదీ వరకు 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జి గ్రంథాలయ అధికారిణి అఖిలాబేగం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ఈ నెల 14న వారోత్సవాల ప్రారంభ వేడుకలు నిర్వహిస్తామని తెలిపారు. వారోత్సవాల సందర్భంగా రోజువారీ కార్యక్రమాల్లో భాగంగా పుస్తక పఠనం, గ్రంథాలయ ఉద్యమకారులను స్మరించుకోవడం, స్వాతంత్ర్య సమరయోధుల గురించి అవగాహన కల్పించడం, వ్యాసరచన పోటీలు, క్రీడా కార్యక్రమాలు తదితర కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 20న ముగింపు వేడుకలతో వారోత్సవాలు ముగుస్తాయని అఖిలాబేగం తెలిపారు.

మంత్రి ఎన్ఎండి ఫరూక్ ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన ఎంపీపీ షేక్ సహీద.


పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. బండిఆత్మకూరు మండలం, జి.లింగాపురం



ఎంపీటీసీగా భారీ మెజారిటీతో గెలుపొంది, శ్రీశైలం నియోజకవర్గ శాసనసభ్యులు గౌరవ బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆశీస్సులతో నూతన ఎంపీపీ గా ఎన్నికైన షేక్ సహీద నంద్యాలలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ భేటీలో నూతన ఎంపీపీ షేక్ సహీద మంత్రి ఎన్ఎండి ఫరూక్ కి పుష్పగుచ్ఛం అందించి, గజమాలతో శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎంపీపీ బాధ్యతలు చేపట్టనున్న షేక్ సహీద గారిని మంత్రి ఫరూక్ అభినందించి, మండల అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జి. లింగాపురం మాజీ సర్పంచ్ షేక్ బాబు, నాయకులు షేక్ ఫైజుల్ల, బాషా, రెహమాన్, సద్దాం మరియు పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రేషన్ డీలర్లతో తహసిల్దార్ సమావేశం

బండి ఆత్మకూరు పల్లె వెలుగు నవంబర్ 12: బండి ఆత్మకూరు తహసిల్దార్ కార్యాలయంలో



గురువారం మండల రేషన్ డీలర్లతో , గ్రామ రెవిన్యూ కార్యదర్శులతో ఒక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ రేషన్ కార్డులు కలిగిన లబ్ధిదారులందరూ తమ ఆధార్ కార్డుకు అనుసంధానమైన మొబైల్ నెంబర్ను రేషన్ కార్డుకు తప్పనిసరిగా లింకు చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ ప్రక్రియను గ్రామాల వారీగా తోరితగతిన పూర్తి చేయాలని, అర్హులైన లబ్ధిదారులందరికీ సమాచారం అందించి ఎవరు మిగిలిపోకుండా సంబంధిత గ్రామ రెవెన్యూ అధికారులు రేషన్ డీలర్లు సమన్వయంతో కలిసి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ నాగరాజు, సి ఎస్ డి టి శ్రీనివాసులతోపాటు గ్రామ రెవెన్యూ కార్యదర్శి రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి గౌరు వెంకట రెడ్డి ఆర్థిక సాయం

- షార్ట్ సర్క్యూట్‌తో కాలిబూడిదైన ఇల్లు, వ్యాపార నిమిత్తం తెచ్చిన చీరలు
- కల్లూరు అర్బన్ 34వ వార్డు కృష్ణానగర్‌లో ఘటన
- బాధితులను పరామర్శించి భరోసా కల్పించిన టీడీపీ సీనియర్ నేత

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఇల్లు, వ్యాపార సరుకు పూర్తిగా కాలిపోయి సర్వం కోల్పోయిన ఓ బాధిత కుటుంబానికి టీడీపీ సీనియర్ నాయకులు గౌరు వెంకట రెడ్డి అండగా నిలిచారు. బాధితులను నేరుగా పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు.

ఘటన వివరాలు:
కల్లూరు అర్బన్ 34వ వార్డు పరిధిలోని కృష్ణానగర్‌లో నివాసముంటున్న అజయ్, చీరల వ్యాపారం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. ఇటీవల అజయ్ మరియు కుటుంబ సభ్యులు ఇంట్లో లేని సమయంలో అకస్మాత్తుగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ సంభవించింది. దీంతో ఇల్లంతా మంటలు వ్యాపించి ఇంట్లోని విలువైన గృహోపకరణాలతో పాటు, వ్యాపారం కోసం తెచ్చి పెట్టుకున్న చీరలన్నీ పూర్తిగా కాలిబూడిదయ్యాయి. ఈ ప్రమాదంలో బాధిత కుటుంబానికి భారీగా ఆస్తి నష్టం వాటిల్లింది.

పరామర్శ, ఆర్థిక భరోసా:
ఈ విషయాన్ని తెలుసుకున్న టీడీపీ సీనియర్ నాయకులు గౌరు వెంకట రెడ్డి గురువారం కృష్ణానగర్‌లోని అజయ్ నివాసానికి చేరుకున్నారు. అగ్నిప్రమాదంలో పూర్తిగా దగ్ధమైన ఇంటిని పరిశీలించి, నష్టం వివరాలను అడిగి తెలుసుకున్నారు. కట్టుబట్టలతో మిగిలిన అజయ్ కుటుంబ సభ్యులను ఓదార్చి, తక్షణ సహాయంగా ఆర్థిక సాయాన్ని అందజేశారు. అధైర్యపడవద్దని, పార్టీ తరపున అన్ని విధాలా అండగా ఉంటామని వారికి భరోసా ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు బ్రాహ్మణపల్లె నాగిరెడ్డి, విశ్వం, చరణ్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

యళ్లూరు ఎంపీటీసీ -2 గా కూటమి టీడీపీ అభ్యర్థి గంగుల సుధాకర్ రెడ్డి విజయం.

రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్ ని మర్యాదపూర్వకంగా కలిసిన విజేత.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. గోస్పాడు





మండలం యళ్లూరు గ్రామ ఎంపీటీసీ - 2 ఎన్నికల్లో కూటమి తెలుగుదేశం పార్టీ బలపరిచిన అభ్యర్థిని గంగుల సుధాకర్ రెడ్డి ఘనవిజయం సాధించారు. ఈ సందర్భంగా ఆయన నంద్యాలలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ భేటీలో నూతనంగా ఎన్నికైన ఎంపీటీసీ -2 గంగుల సుధాకర్ రెడ్డి మంత్రి ఫరూక్ గారికి పుష్పగుచ్ఛం అందజేసి ఆశీస్సులు అందుకున్నారు. గ్రామంలో కూటమి విజయానికి కృషి చేసిన నాయకులు, కార్యకర్తల శ్రమను కొనియాడిన మంత్రి ఫరూక్ , గంగుల సుధాకర్ రెడ్డి కి శాలువా కప్పి అభినందనలు తెలియజేశారు. యళ్లూరు గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం తరఫున పూర్తి సహకారం ఉంటుందని ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ భరోసా ఇచ్చారు.

ఈ సందర్భంగా గంగుల సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో గెలిపించిన యళ్లూరు గ్రామ ప్రజలకు, ఓటర్లకు, రాత్రీపగలూ శ్రమించిన తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి నాయకులకు, కార్యకర్తలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా, గ్రామాభివృద్ధే ధ్యేయంగా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేస్తానని తెలిపారు . ఈ కార్యక్రమంలో గంగుల వెంకట్ రెడ్డి, గంగుల శంకర్ రెడ్డి, బెక్కం నాగేశ్వర్ రెడ్డి, బత్తుల జగదీశ్వర్ రెడ్డి, మంచాల విష్ణువర్ధన్ రెడ్డి, బెక్కం రామచంద్ర రెడ్డి, బషీర్ అహ్మద్ మరియు కార్యకర్తలు, గ్రామ పెద్దలు అభిమానులు పాల్గొన్నారు.

మండల ప్రజా పరిషత్ కో-ఆప్షన్ సభ్యులు, ఉపాధ్యక్షుల ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి: జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. జిల్లాలో ప్రిసైడింగ్ అధికారులు మండల ప్రజా పరిషత్



మండల ప్రజా పరిషత్ కో-ఆప్షన్ సభ్యులు మరియు ఉపాధ్యక్షుల ఎన్నికల నిర్వహణకు సంబంధించి రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలు, నిబంధనలను పక్కాగా పాటిస్తూ ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లోనీ వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు మండల ప్రజా పరిషత్ కో-ఆప్షన్ సభ్యులు, ఉపాధ్యక్షుల ఎన్నికల నిర్వహణ పై రిటర్నింగ్ అధికారులు, ఎంపీడీవోల తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలు 2026 నవంబర్ 19వ తేదీన సంబంధిత మండల ప్రజా పరిషత్ కార్యాలయాల్లో నిర్వహించనున్న నేపథ్యంలో, ఎన్నికకు కనీసం ఆరు రోజుల ముందుగా నవంబర్ 14వ తేదీలోపు ఎంపీడీవోలు, సభ్యులందరికీ ఫారం-2 ద్వారా ఎన్నికల నోటీసులను అందజేయాలని తెలిపారు. నోటీసులు అందజేసినట్లు సభ్యుల నుంచి రశీదులు తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు.

నామినేషన్ల స్వీకరణ, పరిశీలన
నవంబర్ 19వ తేదీన ఉదయం 10 గంటలలోపు కోఆప్షన్ సభ్యుల ఎన్నికకు సంబంధించి ఫారం-3 ద్వారా నామినేషన్లను స్వీకరించాలి. నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థులు నిర్దేశించిన అర్హతలు కలిగి ఉండటంతో పాటు, ప్రతిపాదకులు, బలపరిచే సభ్యులు కూడా సంబంధిత మండల ప్రజా పరిషత్ ఎన్నుకోబడిన సభ్యులై ఉండాలని తెలిపారు. అభ్యర్థికి 21 సంవత్సరాల వయస్సు నిండి ఉండాలని, నిబంధనల ప్రకారం మత లేదా భాషా అల్పసంఖ్యాక వర్గానికి చెందిన అర్హతను సంబంధిత ధృవపత్రాలతో నిర్ధారించుకోవాలని సూచించారు.

ఉదయం 10 గంటల నుంచి 11 గంటల వరకు నామినేషన్ల పరిశీలన నిర్వహించి, అనంతరం నిర్ణీత నిబంధనల ప్రకారం నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు.

కోఆప్షన్ సభ్యుల ఎన్నిక, ప్రమాణ స్వీకారం
అదే రోజు మధ్యాహ్నం 1 గంటకు సమావేశం నిర్వహించి సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించాలని, ప్రమాణ స్వీకార పత్రాలను రెండు ప్రతులుగా సిద్ధం చేసి ఒక ప్రతిని సభ్యునికి, మరొక ప్రతిని ప్రిసైడింగ్ అధికారి వద్ద భద్రపరచాలని సూచించారు. మినిట్స్ పుస్తకంలో కూడా సభ్యుల సంతకాలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నిక ఏకగ్రీవం కాని పక్షంలో నిబంధనల ప్రకారం చేతులెత్తే పద్ధతిలో ఎన్నిక నిర్వహించాలన్నారు.

ఉపాధ్యక్షుని ఎన్నిక:
కోఆప్షన్ సభ్యుల ఎన్నిక ప్రక్రియ పూర్తయిన అనంతరం అదే రోజు మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు, ఉపాధ్యక్షుల ఎన్నికకు సంబంధించి తదుపరి సమావేశం నిర్వహించాలి. సమావేశ సమయాన్ని కార్యాలయ నోటీసు బోర్డుపై ముందుగా ప్రకటించాలని అధికారులకు సూచించారు.

ఎన్నికల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా, నిర్ణీత సమయపాలన పాటిస్తూ, అన్ని రికార్డులు మరియు ఎన్నికల సంబంధిత పత్రాలను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిఈఓ శివశంకర్, జెడ్పి సీఈవో సుబ్బారెడ్డి, డి ఎల్ డి వో శివారెడ్డి పాల్గొన్నారు.

జనగణనను సమర్థవంతంగా పూర్తి చేయాలి

- నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు
- మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ తరగతులు ప్రారంభం
- జనవరి 10 నుంచి స్వీయ గణన ప్రక్రియ



పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ : జనగణన-2027లో భాగంగా రెండో దశలో నిర్వహించనున్న జనాభా గణన (పాపులేషన్ ఎన్యుమరేషన్) ప్రక్రియను కర్నూలు నగరంలో పకడ్బందీగా, సమర్థవంతంగా పూర్తి చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు ఆదేశించారు. గురువారం స్థానిక ఎస్బీఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సంస్థ సమావేశ భవనంలో మాస్టర్ ట్రైనర్లకు నిర్వహించే శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. జనవరి 10వ తేదీ నుంచి 24వ తేదీ వరకు స్వీయ గణన (సెల్ఫ్ ఎన్యుమరేషన్) ప్రక్రియకు అవకాశం ఉంటుందని, జనవరి 25వ తేదీ నుంచి ఫిబ్రవరి 28వ తేదీ వరకు ఇంటింటి జనాభా గణన నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం మార్చి 1వ తేదీ నుంచి 5వ తేదీ వరకు పునఃపరిశీలన ప్రక్రియ కొనసాగుతుందన్నారు. ప్రస్తుతం శిక్షణ పొందుతున్న 22 మంది మాస్టర్ ట్రైనర్లు, తదుపరి సూపర్వైజర్లు, ఎన్యుమరేటర్లకు డిసెంబర్ రెండో వారంలో శిక్షణ అందించనున్నట్లు వివరించారు. జనగణన ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ప్రతి అంశంపై పూర్తి అవగాహనతో శిక్షణ పొందాలని సూచించారు. జనగణన దేశ అభివృద్ధికి అవసరమైన కీలకమైన సమాచార సేకరణ ప్రక్రియ కావడంతో అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, సెన్సస్ ఇంచార్జి ఇశ్రాయేలు, తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సర్పంచిగా ఏకగ్రీవం చేస్తే ఎన్నికల కయ్యే ఖర్చు గ్రామ అభివృద్ధికివేచ్చిస్తా,

-టిడిపి యువ నాయకుడు చవ్వాశివారెడ్డి



దొర్నిపాడు నవంబర్ 12 పల్లె వెలుగు న్యూస్ దొర్నిపాడు మండలంలోని కొండాపురం గ్రామము అన్ని విధాల అభివృద్ధి చెంది ఆదర్శ గ్రామంగా నంద్యాల జిల్లాలో పేరు పొందాలంటే నన్ను గ్రామ సర్పంచిగా ఏకగ్రీవం చేస్తే ఎన్నికలపై ఖర్చుతోపాటు మరికొంత డబ్బును గ్రామానికి విరాళంగఅందజేసిగ్రామాభివృద్ధికి పాటు పడేందుకు అందరి సహకారంతో కృషి చేస్తానని గ్రామానికిచెందినవిద్యావంతుడు టిడిపి యువ నాయకుడు చవ్వ శివారెడ్డి కోరుచున్నారు, ఆయన మాట్లాడుతూ కన్నతల్లి ఎలాగనో ఉన్నఊరుప్రజలుబాగుండాలనేదే తన కోరిక అన్నారు, దీపావళి పండుగ సందర్భంగా గ్రామం అందంగా ఆకర్షణీయంగా కనబడాలనే తలంపుతో గ్రామంలో ఉన్న ముఖద్వారానికి 50 వేల రూపాయలు వెచ్చించి రంగులువేసేపని చేపట్టానన్నారు గత సంవత్సరం రైతులు ఎరువులు అందగా ఇబ్బందులు ఎదుర్కొంటుంటే ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సహకారంతో గ్రామానికి ఎరువులు తెప్పించి తన, మన భేదాలు లేకుండా కౌలు రైతులుకు , సన్న కారురైతులతో పాటు పంటలు సాగు చేసిన ప్రతి రైతుకు రాజకీయాలకు అతీతంగా పంపిణీచేయించాను అన్నారు ,ప్రజల సహకారంతో సర్పంచిగా ఎన్నికై గ్రామాన్ని అభివృద్ధిపథంలోనడిపించాలన్నదే నాఆకాంక్షఅన్నారు ఎరువులు పంపిణీ విషయంలో తనంటే గిట్టిన వారు అబద్ధపు ఆరోపణలు చేశారన్నారు వాటన్నిటిని లెక్కచేయకుండా ప్రతి రైతుకు ఎరువులు అందే విధంగా టిడిపి కార్యకర్తలు అందరం కృషి చేశామన్నారు

ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయొద్దు.. ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరగాలి!

-నామినేషన్ హక్కును అడ్డుకునే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి -- ముత్యాల చెనరాయుడు - జై భీమ్ రావు భారత్ పార్టీ



పోరుమామిళ్ల, నవంబర్ 12 (పల్లె వెలుగు):ప్రజాస్వామ్యంలో ఎన్నికలు అంటే కేవలం ఓట్లు వేయడం మాత్రమే కాదు.. ప్రతి పౌరుడికి తన అభిప్రాయాన్ని వ్యక్తపరిచే స్వేచ్ఛ, ఎన్నికల్లో పోటీ చేసే హక్కు కల్పించడం కూడా అంతే ముఖ్యం. రాజ్యాంగం ప్రసాదించిన ఈ హక్కులను కాలరాసే ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించకూడదని జై భీమ్ రావు భారత్ పార్టీ నాయకుడు ముత్యాల చినరాయుడు స్పష్టం చేశారు. గత ఎన్నికల్లో జరిగిన దౌర్జన్యాలు పునరావృతం కాకూడదు గత మున్సిపల్ ఎన్నికల సమయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో నామినేషన్ పత్రాలను చించివేయడం, అభ్యర్థులను బెదిరించడం, దాడులకు పాల్పడటం, నామినేషన్లు వేయకుండా అడ్డుకోవడం వంటి ప్రజాస్వామ్య విరుద్ధ ఘటనలు చోటుచేసుకున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిణామాలు ప్రజాస్వామ్య వ్యవస్థకే మాయని మచ్చగా మిగిలిపోతాయని పేర్కొన్నారు. అధికార పార్టీ అయినా.. ప్రతిపక్షమైనా చట్టం ముందు అందరూ సమానమే! రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గతంలో జరిగిన అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ఎన్నికల ప్రక్రియను నిర్వహించాల్సిన బాధ్యత అధికార యంత్రాంగంపై ఉందన్నారు. ఎన్నికల కమిషన్, పోలీస్ శాఖ, రెవెన్యూ అధికారులు, ఎన్నికల సిబ్బంది ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా నిష్పక్షపాతంగా వ్యవహరించాలని కోరారు. అధికార పార్టీ నాయకులైనా, ప్రతిపక్ష నాయకులైనా ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నామినేషన్ అడ్డుకుంటే ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టు!
అంబేద్కర్ అందించిన రాజ్యాంగ స్ఫూర్తితో ప్రతి పౌరుడికి ఓటు హక్కుతో పాటు చట్టబద్ధంగా ఎన్నికల్లో పోటీ చేసే అవకాశాన్ని గౌరవించాలని ముత్యాల చినరాయుడు పిలుపునిచ్చారు. కులం, మతం, వర్గం, రాజకీయ బలం, ఆర్థిక స్థోమతతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు కల్పించాలన్నారు. నామినేషన్ కేంద్రాల వద్ద తగిన పోలీసు భద్రత ఏర్పాటు చేసి, అభ్యర్థులు ఎలాంటి భయం లేకుండా స్వేచ్ఛగా నామినేషన్లు దాఖలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. బెదిరింపులకు కాదు.. బ్యాలెట్‌కే ప్రజలు బలం కావాలి! ఎన్నికల్లో గెలుపోటములు ప్రజల తీర్పుతో నిర్ణయించబడాలి తప్ప బెదిరింపులు, దౌర్జన్యాలు, అధికార దుర్వినియోగంతో కాదని ఆయన హితవు పలికారు. రాజకీయ పార్టీలు తమ ఆధిపత్యాన్ని ప్రదర్శించేందుకు కాకుండా ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు ముందుకు రావాలని సూచించారు.
రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని, రానున్న పంచాయతీ ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంతంగా, స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరిగేలా అధికారులు, రాజకీయ నాయకులు, ప్రజలు సహకరించాలని జై భీమ్ రావు భారత్ పార్టీ సీనియర్ దళిత నాయకులు ముత్యాల చెనరాయుడు విజ్ఞప్తి చేశారు.

విద్యార్థుల భవిష్యత్తుకు అక్షర కానుక... హరిత ఫౌండేషన్ నోట్ బుక్స్ పంపిణీ

పోరుమామిళ్ల నవంబర్ 12 (పల్లె వెలుగు): ప్రముఖ ఎన్నారై ఐటీ ప్రొఫెషనల్ డాక్టర్ బండి పరిమళ జ్యోతి ఆధ్వర్యంలో కడప జిల్లాలోని కాశి నాయన మండలంలో ఉన్న బాలరాజు పల్లె ప్రాథమిక పాఠశాల, మిద్దెల ప్రాథమిక పాఠశాల, చెన్నవరం ప్రాథమిక పాఠశాలతో పాటు పోరుమామిళ్ల మండలంలోని నర్సింగు పల్లె ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు హరిత ఫౌండేషన్ నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పరిమళ జ్యోతి మాట్లాడుతూ



కాటూరు ఫణి రాజ కుమార్ స్థాపించిన హరిత ఫౌండేషన్ హైదరాబాద్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల ల విద్యార్థులకు విద్యాసహకారం అందించే కార్యక్రమం లో భాగంగా నోట్ బుక్స్ పంపిణీ చేశారు. హరిత ఫౌండేషన్ కోఆర్డినేటర్ విద్యార్థులకు అవసరమైన విద్యాసామాగ్రిని అందించడం ద్వారా వారి చదువుకు తోడ్పాటు అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం అని తెలిపారు. ఈరోజు మన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు హరిత ఫౌండేషన్ నోట్ బుక్స్ పంపిణీ చేయడం ఎంతో ఆనందంగా ఉంది. ఒక విద్యార్థి చేతిలో అందించే నోట్ బుక్ కేవలం కాగితాల సమాహారం మాత్రమే కాదు. అది వారి కలలకు పునాది వారి భవిష్యత్తుకు తొలి అడుగు అన్నారు.ప్రతి విద్యార్థికి అవసరమైన ప్రోత్సాహం, సహకారం అందించాలనే లక్ష్యంతో హరిత ఫౌండేషన్ వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తోందని పేర్కొన్నారు .ఈ సందర్భంగా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు బ్రహ్మానంద రెడ్డి, జయరామిరెడ్డి, వెంకటరామిరెడ్డి, అరుణకుమారి, విద్యార్థులు, తల్లిదండ్రులు హరిత ఫౌండేషన్, ఫౌండర్ అండ్ చైర్మన్ డాక్టర్ ఫణి రాజ కుమార్ కు, హరిత ఫౌండేషన్ బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి అండగా నిలు స్తూ ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని ఉపాధ్యాయులు పేర్కొన్నారు.

శాంతిరామ్ కళాశాలకు జేఎన్‌టీయూఏ

ఉత్తమ ఫిజికల్ డైరెక్టర్ అవార్డు..

చంద్రారెడ్డికి అభినందనలు తెలిపిన కళాశాల యాజమాన్యం, అధ్యాపక బృందం..

పాణ్యం నవంబర్ 12 పల్లె వెలుగు : నెరవాడ సమీపంలోని శాంతిరామ్ ఇంజనీరింగ్



కళాశాల ఫిజికల్ డైరెక్టర్ జి. చంద్రారెడ్డికి జేఎన్‌టీయూఏ ఉత్తమ ఫిజికల్ డైరెక్టర్ అవార్డు లభించింది.ఈ నెల 11న జేఎన్‌టీయూ అనంతపురంలో నిర్వహించిన జాతీయ స్థాయి విద్యా దినోత్సవ కార్యక్రమంలో వీసీ ప్రొఫెసర్ సుదర్శనరావు చేతుల మీదుగా ఆయన ఈ అవార్డును అందుకున్నారు. యూనివర్సిటీ పరిధిలోని ఐదు జిల్లాల 170 ఇంజనీరింగ్ కళాశాలల్లో శాంతిరామ్ కళాశాలకు ఈ గుర్తింపు రావడం గర్వకారణమని ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి. సుబ్రహ్మణ్యం తెలిపారు.క్రీడాకారులను ఉన్నత స్థాయికి తీర్చిదిద్దుతూ కళాశాలకు, యూనివర్సిటీకి పేరు తీసుకొచ్చిన చంద్రారెడ్డిని అభినందించారు.ఈ సందర్భంగా కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ శివరామ్, హెచ్ఓడీలు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది ఆయనకు అభినందనలు తెలిపారు.

జెఎస్డబ్ల్యు సిమెంట్ ఫ్యాక్టరీ వారి

ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన..

గడివేముల పల్లె వెలుగు దినపత్రిక నంద్యాల జిల్లా గడివేముల మండలం బిలకల గూడూరు





గ్రామంలోని నిరుపేదలకు ఉచితంగా వైద్య సేవలు అందించాలన్న సంకల్పంతోనే వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లుగా జిందాల్ సిమెంట్ ఫ్యాక్టరీ వారి డాక్టర్ భగత్,మరియు కర్నూల్ అమీలియో హాస్పిటల్ వైద్య బృందం చేత ఈ మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా అనుభవజ్ఞులైన వైద్యులు కంటికి సంబంధించిన, కిడ్నీ, మధుమేహం, బీపీ, న్యూరో, గ్యాస్ట్రో, జనరల్ చెకప్ మరియు ఇతర దీర్ఘకాలిక,సమస్యలతో బాధపడుతున్న వారికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. అమీలియో వైద్యులతో కూడిన బృందం సుమారు 223 మందికిపైగా పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా హాస్పిటల్ వైద్యులు మాట్లాడుతూ, అందరూ ఆరోగ్యంగా ఉంటేనే సమాజం బాగుంటుందన్నారు. ప్రతి గ్రామంలో ప్రతి నిరుపేద కుటుంబానికి వైద్యం అందించాలనే లక్ష్యంతో ఈ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారన్నారు. చాలా మందికి వారి ఆరోగ్యం ఎలా ఉందో తెలియని పరిస్థితి ఉందన్నారు. వేల మంది ప్రజలతో వారి జీవన సామాజిక, ఆరోగ్య పరిస్థితులపై ప్రత్యేక్ష అనుభవం ఉన్న కారణంగా ప్రజల అవసరాలకు తగిన రీతిలో, అత్యాధునిక వైద్య సదుపాయాలతో ఈ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం తెలిపారు .ఈ కార్యక్రమంలో జెఎస్డబ్ల్యు (సి ఎస్ ఆర్)విజయలక్ష్మి మేడం డాక్టర్లు మరియు రాష్ట్ర తెదేపా మైనార్టీ సెల్ కార్యదర్శి ఎస్ఏ. ఫారూఖ్. గడివేముల తెదేపా ప్రధాన కార్యదర్శి ఎస్.నజీర్ అహ్మద్ వలి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పంచాయతీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణకు 7 క్లస్టర్లు ఏర్పాటు.



రుద్రవరం. పల్లె వెలుగు : ఈనెల 26వ తేదీ జరిగే పంచాయతీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణకు 7 క్లస్టర్లు ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో భాగ్యలక్ష్మి తెలిపారు. గురువారం ఆమె మాట్లాడుతూ నామినేషన్ స్వీకరణ క్లస్టర్ల వారిగా నరసాపురం క్లస్టర్లో నరసాపురం, టి లింగం దిన్నె, ఆలమూరు లో ఆలమూరు ,హరినగరం చిత్రేనిపల్లి , రుద్రవరం 1 లో రుద్రవరం , కొండమాయపల్లి, ఆర్ నాగులవరం, ఎల్లా వత్తుల లో కోటకొండ, ఎల్లావత్తుల, బీరవోలు, శ్రీరంగాపురం, చిన్న కంబలూరు క్లస్టర్లో పెద్ద కంబలూరు, దక్షిణ కొట్టాల, చిన్న కంబలూరు , మందలూరులో చందలూరు, ముత్తలూరు, ఎర్రగుడిదిన్నె గ్రామంలో చిలకలూరు, పేరూరు, ఎర్రగుడి దీన్నే, లో అధికారులు నామినేషన్లను స్వీకరిస్తారని ఎంపీడీవో తెలిపారు.

వైస్సార్సీపీ కార్యకర్త మృతి నివాళులు అర్పించిన బైక్ మండల వైస్సార్సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి



బనగానపల్లె, నవంబర్ 12,పల్లెవెలుగు బనగానపల్లె నియోజకవర్గం అవుకు మండలం రామాపురం గ్రామ వైఎస్సార్సీపీ కార్యకర్త మల్లు విశ్వనాథ రెడ్డి మృతి చెందడంతో వారి స్వగృహానికి వెళ్లి మృత దేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన అవుకు మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి ఈ కార్యక్రమం లో వైఎస్సార్సీపీ నాయకులు పేరం వెంకట సుబ్బారెడ్డి,రామసుబ్బారెడ్డి,సుధాకర్ రెడ్డి,రమేష్ రెడ్డి,రామచంద్రుడు, గిరి,రామారావు,ప్రకాశ్,ప్రమోద్,తల్లం సుబ్రమణ్యం,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

పల్లె వెలుగు వార్తకు స్పందన

-చిన్నారి శ్రీజ సునందిని బాధ చూసి చలించిన ఎస్ఐ జగన్మోహన్ -17 వేలు అందజేత

బండి ఆత్మకూరు పల్లె వెలుగు నవంబర్ 12: నంద్యాల జిల్లా బండి ఆత్మకూరు మండలం పార్నపల్లి గ్రామానికి చెందిన 15 ఏళ్ల చిన్నారి శ్రీజ సునందినికి రెండుసార్లు బ్రెయిన్ ట్యూమర్ రావడంతో, ఆ కుటుంబం వైద్య ఖర్చుల కోసం తీవ్రంగా ఇబ్బంది పడుతున్న విషయాన్ని రెండు రోజుల క్రితం కూతురికి బ్రెయిన్ ట్యూమర్ తో తల్లడిల్లి పోతున్న పేద పూజారి అన్న శీర్షిక రెండు రోజుల క్రితం పల్లె వెలుగులో వార్తప్రచురించడం జరిగింది.

ఈ కథనాన్ని చూసి చలించిపోయిన ఎస్ఐ జగన్మోహన్ స్వయంగా స్పందించారు. తన వంతుగా బాధిత కుటుంబానికిరూ. 2,000 రూపాయల ఆర్థిక సాయం గురువారం పంపించారు. ఎస్సై ఆర్థిక సాయం పంపడమే గాక తనకు పరిచయం ఉన్న తోటి మిత్రులు,సన్నిహితులు శ్రేయోభిలాషులతో (బండి ఆత్మకూరు మండలం వాసులు కాదు) ఆర్థిక సాయం అందించారు. శ్రీనివాసరావు 2000 రూపాయలు, అంకిరెడ్డి, వై అచ్చయ్య, వెంకట సురేష్ ,ఏ గోపికృష్ణ, ఎం నవీన్ కృష్ణ ,ఎస్ అర్చన, ఎన్ శివప్రసాద్, ఏ ఆవులయ్య, ఎం శ్రీనివాసులు ,ఒక్కొక్కరు 1000 రూపాయలు చొప్పున, కే శ్రీనివాసరావు ,పి గోపాల్ కృష్ణ, సి గోపికృష్ణ ,కుమ్మరి శ్రీను , గిరిబోయినగంగ, తురగ నరేష్, టి నారాయణస్వామి ,పి శివరాం లనుండి ఒక్కొక్కరి వద్ద 500 రూపాయలు చొప్పున వసూలు చేయించారు. పావని ద్వారా వంద రూపాయలు సేకరించి, మొత్తం 17, 100 రూపాయల ఆర్థిక సహాయాన్ని పేద పూజారి కుటుంబానికి పంపించారు. శ్రీజ సునందినికి గతంలో ఒకసారి శస్త్ర చికిత్స జరుగగా, 20 రోజుల క్రితం మరోసారి బ్రెయిన్ ట్యూమర్ తో బాధపడుతున్న చిన్నారికి జరిగింది. ఖరీదైన వైద్యంతో పేద పూజారి కుటుంబం ఆర్థికంగా చితికిపోయిన నేపథ్యంలో ఎస్ఐ తో పాటు వారి శ్రేయోభిలాషులు అందించిన ఈ సాయం ఎంతో ఊరటనిచ్చింది. ఈ సందర్భంగా శ్రీజ సునందిని తల్లిదండ్రులు ,ఎస్ఐ జగన్మోహన్ తో పాటు వారి ద్వారా సాయం అందించిన వారందరికీ కృతజ్ఞతలు తెలుపుకుంటున్నారు. పల్లె వెలుగు కథనం వల్ల తమ బాధ అందరికీ తెలిసి సాయం అందిందని వారు భావోద్వేగంతో పేర్కొన్నారు. ప్రస్తుతానికి ఎస్ఐ ఆ కుటుంబానికి అందజేసిన ఉడతా భక్తి సాయంతో పాటు, మరో కొంతమంది ఆప్తుల నుండి ఆర్థిక సాయం సేకరించి ఆ కుటుంబాన్ని ఆదుకునేందుకు మానవతా హృదయంతో ప్రయత్నం చేస్తున్న ఎస్ఐ జగన్మోహన్ ను వారి శ్రేయోభిలాషులను మనసారా అభినందిద్దాం!







సహకార సంఘం ఓటర్లకు ఈ-కేవైసీ తప్పనిసరి.

సంఘంలో సభ్యత్వం కలిగిన రైతులందరూ వెంటనే ఈ-కేవైసీ పూర్తి చేసుకోవాలి.



రుద్రవరం. పల్లె వెలుగు : రాబోయే సహకార సంఘాల ఎన్నికల నేపథ్యంలో రుద్రవరం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో సభ్యత్వం కలిగిన రైతులందరూ తమ సభ్యత్వానికి సంబంధించిన ఈ-కేవైసీ (వ-ఖ్జ) ప్రక్రియను తప్పనిసరిగా పూర్తి చేసుకోవాలని సంఘం చైర్ పర్సన్ ఇన్‌చార్జి మాలేపాటి హేమలత తెలిపారు. గురువారం ఆమె మాట్లాడుతూ సంఘ పరిధిలోని రైతు సభ్యులు తమ ఆధార్ కార్డు వివరాలతో ఈ-కేవైసీ పూర్తి చేసుకోవాలని, ఇప్పటివరకు ఈ ప్రక్రియ పూర్తి చేయని సభ్యులు వెంటనే సంఘ కార్యాలయాన్ని సంప్రదించాలని ఆమె సూచించారు. సమావేశంలో సహకార సంఘం డైరెక్టర్లు శీళ్ల పార్థసారధి రెడ్డి , పల్లె బాల లింగారెడ్డి పాల్గొన్నారు. రైతు సభ్యులందరూ ఈ-కేవైసీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసుకొని సంఘానికి సహకరించాలని వారు కోరారు.

రెవెన్యూ సేవల్లో జాప్యం ఉండొద్దు.

ఆదోని (పల్లె వెలుగు): ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో డివిజన్ స్థాయి రెవెన్యూ అధికారుల సమీక్ష సమావేశం గురువారం నిర్వహించారు. ఆదోని రెవెన్యూ డివిజనల్





అధికారి (ఆర్డీఓ) శ్రీమతి కె. అరుణదేవి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో డివిజన్ పరిధిలోని అన్ని మండలాల తహసీల్దార్లు, టీఐఓఎస్‌లు, ఆర్ఎస్‌బీడీలు, మండల సర్వేయర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలో కొనసాగుతున్న వివిధ రెవెన్యూ కార్యక్రమాల పురోగతిపై ఆర్డీఓ సమీక్షించారు. ప్రధానంగా రీ-సర్వే కార్యక్రమం, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్), గృహ నిర్మాణ పథకం, 22-ఏ(1) భూములకు సంబంధించిన సమస్యలు, భూసేకరణ అంశాలు, పట్టాదారు పాస్‌బుక్‌ల (పీపీబీలు) పంపిణీపై మండలాల వారీగా వివరాలను అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో ఉన్న పెండింగ్ సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు అవసరమైన సూచనలు, ఆదేశాలను జారీ చేశారు. ప్రభుత్వ పథకాలు, రెవెన్యూ సేవలను ప్రజలకు పారదర్శకంగా, సమర్థవంతంగా అందించాలని ఆర్డీఓ సూచించారు. ప్రజల నుంచి అందుతున్న ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించడంతో పాటు, రెవెన్యూ శాఖకు సంబంధించిన పనుల్లో జాప్యం లేకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడం ద్వారా రెవెన్యూ శాఖపై సానుకూల అభిప్రాయం పెంపొందించేలా ప్రతి అధికారి బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని ఆర్డీఓ కె. అరుణదేవి సూచించారు.

ఓటరు జాబితాలో పేర్లు సరిచూసుకోండి

బనగానపల్లె, నవంబర్ 12, పల్లెవెలుగు నందవరం వ్యవసాయ సహకార సంఘం పరిధిలో



ఓటు హక్కు ఉన్న రైతులు, రుణాలు తీసుకున్న రైతులు ఓటరు జాబితాలో తమ పేర్లు ఉన్నాయో లేదో తక్షణమే సరిచూసుకోవాలని సంఘం అధ్యక్షులు నారాయణ రెడ్డి, సీఈఓ గణ మద్దిలేటి గురువారం ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జనవరిలో సహకార సంఘం ఎన్నికలు జరిపేందుకు నిర్ణయించిందని తెలిపారు. రైతులు తమ పేరు ఓటరు జాబితాలో లేకపోతే లేదా పేరు, వివరాల్లో తేడా ఉంటే వెంటనే సంఘం కార్యాలయాన్ని సంప్రదించి సవరణ చేయించుకోవాలన్నారు. ఓటరు జాబితాలో పేరు నమోదు కాకపోతే ఎన్నికల్లో ఓటు వేయలేరని, సహకార సంఘం పరిధిలోని రైతులు తమ పేర్లను వెంటనే ధృవీకరించుకోవాలని, అవసరమైన సవరణలు చేయించుకోవాలని తెలిపారు. సభ్యత్వం కలిగిన సభ్యులు ఆధార్ కార్డు, పాన్ కార్డు, ఫోటో , పొలం పాస్ పుస్తకం జిరాక్స్ సంఘం వద్దకు తీసుకువచ్చి ఈ కేవైసి చేయించుకోవాలన్నారు.

గాజులపల్లెలో ఎస్ఏ-1 పరీక్షల నిర్వహణపై డీఈవో తనిఖీ



మహానంది, పల్లె వెలుగు మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న ఎస్ఏ-1 పరీక్షలను జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్ రెడ్డి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా పరీక్షల నిర్వహణ తీరును,విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలను, పరీక్షా కేంద్రంలో చేసిన ఏర్పాట్లను తనిఖీ చేశారు. పరీక్షలు సజావుగా,పారదర్శకంగా నిర్వహించాలని ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఈ విద్యా సంవత్సరంలో నిర్వహించే ఎస్ఏ-1 పరీక్షలను పబ్లిక్ పరీక్షల వలె అత్యంత పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. విద్యార్థుల ప్రతిభను అంచనా వేసేలా పరీక్షల నిర్వహణ ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్రమశిక్షణ ప్రణాళికతో చదివితే విజయం సాధించవచ్చు- జడ్జి ప్రతిమ

బనగానపల్లె, నవంబర్ 12, ఉన్నత పాఠశాలలో బాలిక చట్టాలపై



పల్లెవెలుగు క్రమశిక్షణ, ప్రణాళికతో చదివితే విజయం సాధించవచ్చు అని జూనియర్ సివిల్ జడ్జి ప్రతిమ పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల అవగాహన సదస్సు నిర్వహించారు. బనగానపల్లె మండల్ లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులు ప్రసాదరావు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని జడ్జి ప్రతిమ మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో జడ్జి ప్రతిమ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పాఠశాల దశ నుండే క్రమశిక్షణతో పాటు సమాజ పరిజ్ఞానం కలిగి ఉండాలన్నారు. విద్యార్థులు ఏదైనా సమస్య వచ్చినప్పుడు , ఇతరుల నుండి వేధింపులు వచ్చిన తల్లిదండ్రులకు తెలపాలన్నారు. సైన్స్ ఉపాధ్యాయుల ద్వారా ప్రతి విద్యార్థిని జీవితంలో ఎదురయ్యే సమస్యలను వారితో చర్చించాలన్నారు. స్మార్ట్ ఫోన్ కు దూరంగా ఉండాలన్నారు. సెల్ ఫోన్ అత్యవసరమైతే మన పెద్దల ద్వారా వారితో మాట్లాడాలన్నారు. ఫేస్ బుక్, ఇంస్టాగ్రామ్, వాట్సప్ వంటివి మనం షేర్ చేయడం, ఇతరుల నుంచి వచ్చిన వాటిని విద్యార్థినిలు చూడరాదన్నారు. మన పాఠశాల ఉపాధ్యాయుల ద్వారా చదువు నేర్చుకుంటే సమాజం ద్వారా విజ్ఞానం నేర్చుకోవాలన్నారు. ఏ మతం వారైనా వివాహ వయసు అమ్మాయికి 18 సంవత్సరాలు, అబ్బాయికి 21 సంవత్సరం పూర్తి కావాలన్నారు. బాల్యవివాహాలను నిర్మించాల్సిన బాధ్యత సమాజంలో ప్రతి ఒక్కరికిపై ఉందన్నారు. విద్యార్థినిలు తమకు తాము రక్షించుకునేందుకు అవసరమైన వాటిని సమయానుకూలంగా ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ ప్రవీణ్ కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటేష్, న్యాయవాదులు ఎం.రఘురామిరెడ్డి,పీఎండి ఆజాం హుస్సేన్, ముజాహిద్, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ఓటేశాడని ,,,,,,

- పేద కార్యకర్త గుడిసె కూల్చివేత,,,
- టీడీపీ కక్ష సాధింపు రాజకీయాలకు నిదర్శనం,,,
- డి. నజీర్ అహ్మద్,,,

ఎమ్మిగనూరు పల్లె వెలుగు నవంబర్ 12 ఎన్నికల







కక్షతోనే షఫీ నివాసం నేలమట్టం అధికారాన్ని అడ్డుపెట్టుకుని పేదలపై ప్రతాపమా? న్యాయం జరిగే వరకు పోరాటం తప్పదు ఎమ్మిగనూరులో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలిచి, ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి తరఫున ప్రచారం చేశాడనే అక్కసుతోనే 44వ వార్డుకు చెందిన పార్టీ కార్యకర్త షఫీ రేకుల గుడిసెను కూల్చివేశారని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షులు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ డి. నజీర్ అహ్మద్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. 44వ వార్డు పార్టీ అభ్యర్థి ఇబ్రహీంతో కలిసి కూల్చివేసిన నివాసాన్ని పరిశీలించి బాధిత కుటుంబానికి అండగా నిలిచారు. ఎన్నికల సమయంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి మద్దతుగా ప్రచారం చేశాడని, పార్టీకి ఓటు వేశాడనే రాజకీయ కక్షతోనే టీడీపీ కౌన్సిలర్ ఈరన్న అధికారాన్ని అడ్డుపెట్టుకుని మున్సిపల్ అధికారుల ద్వారా ఈ కూల్చివేతకు పాల్పడ్డారని షఫీ ఆరోపిస్తున్నారని నజీర్ అహ్మద్ పేర్కొన్నారు. తెల్లవారుజామున నాలుగు గంటల సమయంలో పోలీసులను మోహరించి, ఎలాంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా, ఇంట్లోని సామాన్లు తీసుకునేందుకు కూడా అవకాశం కల్పించకుండా గుడిసెను కూల్చివేయడం వెనుక ఉద్దేశమేమిటని ప్రశ్నించారు. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే పేదల గుడిసెలు కూల్చేస్తారా? రాజకీయంగా ఎదుర్కోలేక నిరుపేద కుటుంబాలపై అధికారాన్ని ప్రయోగిస్తారా? ఇదేనా కూటమి పాలనలో ప్రజలకు అందిస్తున్న న్యాయం? ఎన్నికల్లో గెలిచినంత మాత్రాన ప్రజలపై కక్ష సాధించే అధికారం ఎవరికీ లేదని నజీర్ అహ్మద్ స్పష్టం చేశారు. చట్టబద్ధంగా ముందస్తు నోటీసులు ఇచ్చి, నిబంధనల ప్రకారం చర్యలు చేపట్టి ఉంటే తాము అభ్యంతరం చెప్పేవాళ్లం కాదని, కానీ రాజకీయ కక్షతోనే ఈ చర్య జరిగిందనే బాధితుడి ఆరోపణలపై అధికారులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. సుమారు రూ.5 లక్షల ఆస్తి నష్టం జరిగిందని బాధితుడు చెబుతున్నా, నిరుపేద కుటుంబానికి ప్రత్యామ్నాయ నివాసం కల్పించకుండా రోడ్డున పడేయడం ఏమిటని నిలదీశారు. ఎమ్మిగనూరులో రాజకీయ కక్ష సాధింపు సంస్కృతికి తెరలేపితే చూస్తూ ఊరుకునేది లేదు. మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి షఫీ కుటుంబానికి న్యాయం చేయాలి. లేనిపక్షంలో మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని, అవసరమైతే 44వ వార్డు టీడీపీ కౌన్సిలర్ ఈరన్న నివాసం వద్ద కూడా నిరసన చేపడతామని హెచ్చరించారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఈ ఘటనను పార్టీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి దృష్టికి, కర్నూలు పార్లమెంట్ సమన్వయకర్త, మాజీ ఎంపీ బుట్టా రేణుక దృష్టికి, జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పార్టీ తరఫున ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని డి. నజీర్ అహ్మద్ వెల్లడించారు.

గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై గ్రామాల్లో పోలీసుల అవగాహన కార్యక్రమాలు.

-శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ప్రతి ఒక్కరూ పోలీసు శాఖకు సహకరించాలి.

పల్లె వెలుగు నంద్యాల క్రైమ్. నంద్యాల జిల్లా



వ్యాప్తంగా రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ఎన్నికల ప్రవర్తనా నియమావళి (మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్)పై గ్రామ ప్రజలకు, యువతకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ పోలీసు అధికారులను ఆదేశించారు.

జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, ఆయా సబ్ డివిజన్ పోలీస్ అధికారుల సూచనలతో జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీస్ అధికారులు మరియు సిబ్బంది వివిధ గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.

ఈ కార్యక్రమాల్లో గ్రామ ప్రజలకు, యువతకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి, ఎన్నికల నిబంధనలు మరియు శాంతిభద్రతల పరిరక్షణపై అవగాహన కల్పించారు. గ్రామాల్లో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరూ పోలీసు శాఖకు సహకరించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని, గ్రామాల్లో ఎలాంటి గొడవలు అల్లర్లకు తావు లేకుండా మరియు ఐకమత్యంతో జీవించాలని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా ఎవరైనా ప్రవర్తించినా సహించేది లేదని పోలీసులు స్పష్టం చేశారు. ఎన్నికల మార్గదర్శకాలను ఉల్లంఘించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఈ అవగాహన కార్యక్రమాల్లో పోలీసు అధికారులు, సిబ్బందితో పాటు గ్రామ పెద్దలు మరియు యువత పాల్గొన్నారు.

బస్తిపాడులో పోలీసుల 'కార్డెన్ సెర్చ్'.. రౌడీషీటర్లకు స్ట్రాంగ్ వార్నింగ్

గ్రామంలో విస్తృతంగా తనిఖీలు.. అనుమానితుల వివరాల సేకరణ

పంచాయతీ ఎన్నికల వేళ శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో రాబోయే పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో గ్రామంలో





శాంతిభద్రతలను పర్యవేక్షించేందుకు పోలీసులు గురువారం ఉదయం బస్తిపాడు గ్రామంలో విస్తృతంగా 'కార్డెన్ సెర్చ్' (నిర్బంధ తనిఖీలు) నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే గ్రామాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్న పోలీసులు, అణువణువూ క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు.

ఈ ప్రత్యేక తనిఖీల్లో భాగంగా గ్రామంలోని పాత నేరస్థులు, అనుమానితులతో పాటు గతంలో గొడవలకు పాల్పడిన వ్యక్తుల (ట్రబుల్ మాంగర్స్) ఇళ్లను పోలీసులు పూర్తిస్థాయిలో తనిఖీ చేసి, వారి కదలికలపై ఆరా తీశారు. గ్రామంలోకి కొత్తగా వచ్చిన వ్యక్తుల వివరాలను సైతం సేకరించారు.

అనంతరం రౌడీషీటర్లు, అనుమానితులకు పోలీసులు కౌన్సెలింగ్ నిర్వహించి గట్టి హెచ్చరికలు జారీ చేశారు. రాబోయే పంచాయతీ ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా జరిగేలా సహకరించాలని, ఎలాంటి అల్లర్లు, గొడవలకు పాల్పడినా లేదా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నం చేసినా ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. చట్టాన్ని అతిక్రమించే వారిపై కఠినమైన కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. పోలీసుల ఆకస్మిక తనిఖీలతో గ్రామంలో అసాంఘిక శక్తుల గుండెల్లో రైళ్లు పరిగెత్తాయి.

వేధింపులపై తిరగబడండి.. 'సఖి' అండగా ఉంది!

- **కె.వి.ఆర్. కళాశాలలో విద్యార్థినులకు 'లీగల్ అవేర్‌నెస్' సదస్సు**
- **భారతీయ న్యాయ సంహిత సెక్షన్లు, గృహహింస చట్టంపై న్యాయవాది డి. శిల్ప అవగాహన**
- **ఆపదలో ఉంటే 181, 1098 టోల్‌ఫ్రీ నంబర్లను సంప్రదించాలని పిలుపు**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో ఆపద





ఎదురైనప్పుడు అధైర్యపడకుండా చట్టపరమైన హక్కులను వినియోగించుకోవాలని, యువతకు ధైర్యమే ఆయుధం.. చట్టాలే రక్షణ కవచమని సఖి వన్ స్టాప్ సెంటర్ న్యాయవాది డి. శిల్ప పేర్కొన్నారు. మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారిణి పి. విజయ ఆదేశాల మేరకు, గురువారం స్థానిక కె.వి.ఆర్. కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరం విద్యార్థినులకు 'లీగల్ అవేర్‌నెస్' (చట్టాలపై అవగాహన) సదస్సు నిర్వహించారు.

ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన న్యాయవాది డి. శిల్ప మాట్లాడుతూ.. సఖి వన్ స్టాప్ సెంటర్ ద్వారా బాధితులకు అందించే 5 రకాల ఉచిత సేవలను వివరించారు. ముఖ్యంగా కళాశాల విద్యార్థినులు, మహిళల భద్రత కోసం నూతన 'భారతీయ న్యాయ సంహిత' (బీఎన్ఎస్) లోని ప్రత్యేక సెక్షన్లు (74, 75, 78, 79, 351) వేధింపుల నుంచి ఎలా రక్షణ కల్పిస్తాయో క్షుణ్ణంగా తెలియజేశారు.

అలాగే గృహహింస నిరోధక చట్టం-2005, వరకట్న నిషేధ చట్టం-1961 కింద ఉండే కఠిన శిక్షలు, జరిమానాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. బాలికలు, మహిళలు ఎలాంటి ఆపదలో ఉన్నా ఏమాత్రం భయపడకుండా వెంటనే టోల్‌ఫ్రీ నంబర్లు 181 లేదా 1098 కు ఫోన్ చేసి సఖి కేంద్రం ద్వారా తక్షణ ఉచిత సహాయం పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ డిప్యూటీ వార్డెన్ జయలక్ష్మి, పెద్ద సంఖ్యలో విద్యార్థినులు పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్లలో కమిషనర్ తనిఖీలు.

పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణ, ప్రజలకు అందుతున్న సేవలపై మున్సిపల్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా గురువారం ఉదయం మున్సిపల్ కమిషనర్ బి. శేషన్న పట్టణంలోని అన్న క్యాంటీన్లను తనిఖీ చేసి నిర్వహణ, పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు.

అనంతరం 13వ వార్డులోని బాలాజీ కాంప్లెక్స్ ప్రాంతంలో పారిశుద్ధ్య పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పరిసరాల్లో చెత్త పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు తొలగించాలని, పారిశుద్ధ్య పనులను నిరంతరం పర్యవేక్షించాలని సిబ్బందికి సూచించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పారిశుద్ధ్య నిర్వహణలో నిర్లక్ష్యం వహించరాదని ఆదేశించారు.



ఈ తనిఖీల్లో మున్సిపల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్లు విక్రమ్, శభరిష్, శానిటేషన్ సూపర్‌వైజర్లు మురళీధర్, లక్ష్మీనారాయణ, శివప్రసాద్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆశ్రమానికి బెడదల మహేశ్వరరెడ్డి చే విద్యుత్ మోటార్ వితరణ

బనగానపల్లె, నవంబర్ 12, పల్లెవెలుగు మండలంలోని యాగంటి సమీపంలోని అచల



పీఠాము ఆశ్రమం నకు విద్యుత్ పంప్ మోటార్ ను పాతపాడు మాజీ సర్పంచ్, ప్రస్తుత ఎమ్ పి టి సి బెడదల.మహేశ్వరెడ్డి రూ 50,000/లు విరాళాంగా అందజేశారు.సదా శివ శ్రీ గురు దక్షిణామూర్తి అచల ఆశ్రమంలో నిత్యము అధ్యాత్మిక కార్యక్రమాలు జరుగుతుంటాయి. అయితే మంచినీటి కొరత తో తీవ్ర యిబ్బందులు పడుతూ వచ్చే భక్తులకు నీటి వసతులు లేకవారి సౌకర్యార్థం ఆశ్రమంలో మంచినీటి బోరువేయడం జరిగింది.కానీ మోటర్ పుంపు లేకపోవడంతో ఆశ్రమం నిర్వాహకులుమద్దిలేటీ స్వామీ పాత పాడు మాజీ సర్పంచ్, ప్రస్తుత ఎంపిటిసి బి.మహేశ్వరరెడ్డిని కోరగా ఆశ్రమం లో నీటి యిబ్బందులను గుర్తించి రూ 50,000/లు విలువ చేసే విద్యుత్ పంప్ మోటార్ సెట్ ను సహృదయంతో ఒన్ ఫేజ్ విద్యుత్ మోటర్ పంప్ సెట్ ను ఆశ్రమపీఠధిపతి మద్దిలేటి స్వామికి అందజేశారు.ఈ సందర్భంగా ఆశ్రమం పీఠధిపతి మద్దిలేటీ స్వామీ మాట్లాపుతూ సర్పంచ్ గా గ్రామానికి ఎన్నో సేవలు చేయడంతో పాటు, మరెన్నో సేవా కార్యక్రమాలు, గ్రామంలో నూతనంగా రామాలయం గ్రామస్థుల సహకారం తో ఆయన ఆధ్వర్యంలోగుడి నిర్మించి ప్రజలలో భక్తి బావాన్ని నింపారు.అంతేకాకుండా ఆత్యాత్మిక బావం, సేవా బావం, దైవ సేవ కల్గిన ఉన్నత బావాలు గలవారని ఆయన అన్నారు.

మందలూరులో టీడీపీకి షాక్ - వైసీపీలోకి 20 కుటుంబాలు చేరిక.

రుద్రవరం. పల్లె వెలుగు : రుద్రవరం మండలంలోని మందలూరు గ్రామంలో గురువారం టీడీపీకి భారీ షాక్ తగిలింది. గ్రామానికి చెందిన 20 కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరాయి. గంగుల ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో గంధం వీరారాఘవరెడ్డి



సమక్షంలో జరిగిన కార్యక్రమంలో వైసిపిలో చేరిన వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఘనంగా ఆహ్వానించారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై, వైసీపీ అభివృద్ధిని చూసి తాము పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు.

వైసీపీలో చేరిన వారిలో నంద్యాల పరమేశ్వర రెడ్డి, నంద్యాల పాపిరెడ్డి, వడ్ల రామచంద్ర ఆచారి, చాకలి లింగమయ్య, దూదేకుల బాబయ్య, నంద్యాల రామలింగారెడ్డి, నంద్యాల వీరారెడ్డి, రామ తిరుపాల్ రెడ్డి, నంద్యాల లింగమూర్తి రెడ్డి, దూదేకుల దస్తగిరి, దూదేకుల గఫూర్, చింతల పుల్లయ్య, సుంకేసుల సూర్య నాగన్న, శాంతయ్య, అబ్రహాము తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో లో గ్రామాలలోఅక్రమ మద్యం పై విశ్రుత తనిఖీలు

బనగానపల్లె, నవంబర్ 12,పల్లెవెలుగు గురువారం పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో



ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బనగానపల్లి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని అవుకు మండలం కొండమనాయనపల్లి మరియు పిక్కలపల్లి తాండ గ్రామాలలో పాత నేరస్తుల మరియు అనుమానాస్పద వ్యక్తుల ఇళ్ల వద్ద మరియు స్థలాలలో దాడులు నిర్వహించడం జరిగినది, ఈ దాడులలో ఎలాంటి అక్రమ నాటుసారా గాని వాటిని కాచిన ఆనవాళ్లు కాని కనపడలేదు, పాతనేరస్తుల మార్పు కొరకు వారితో మాట్లాడి అక్రమంగా నాటు సారా తయారు చెయ్యడం మరియు అమ్మడం నేరము అలా చేసిన వారికీ చట్ట రీత్యా చర్యలు తీసుకోబడును అని తెలిపి వారికి కౌన్సిలింగ్ ఇవ్వడమైనది, ఈ దాడులలో . బనగానపల్లె ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది,. ఎన్ఫోర్స్మెంట్ వింగ్ కర్నూల్ సిబ్బంది . డి.టి.ఎఫ్ నంద్యాల సిబ్బంది, కోయలకుంట్ల ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది, డోన్ ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు

50 ఆలయాలకు పూజా సామగ్రి పంపిణీ



సిరివెళ్ల నవంబర్ 12,పల్లెవెలుగు కార్తీక మాసం సందర్భంగా దానధర్మా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సిరివెళ్ల మండలంలోని సుమారు 50 ఆలయాలకు ధూపదీప, నైవేద్య పూజా సామగ్రిని పంపిణీ చేశారు. ట్రస్ట్ నంద్యాల జిల్లా అధ్యక్షుడు నాగమల్లేశ్వరరెడ్డి సామగ్రిని అందజేశారు. దాతల సహకారంతో రాష్ట్రవ్యాప్తంగా వేలాది ఆలయాలకు పూజా సామగ్రి అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

బియ్యం ధరలకు కళ్లెం.

అధిక ధరలు వసూలు చేస్తే చర్యలు.



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. బహిరంగ మార్కెట్‌లో బియ్యం ధరలు పెరుగుతున్న నేపథ్యంలో సామాన్య, పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే బియ్యం విక్రయించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనంజయ్ వ్యాపారులను ఆదేశించారు. జిల్లాలోని రైస్ మిల్లర్లు, టోకు, చిల్లర వ్యాపారులతో నిర్వహించిన సమావేశంలో బియ్యం ధరలను ప్రకటించారు. బీపీటీ సోనా, సాంబా, కర్నూల్ సోనా, కేఎన్ఎం రకాల బియ్యం కిలో రూ. 66, హెచ్ఎంటీ, ఆర్ఎన్ఆర్ రకాలు రూ. 76, స్వర్ణ మసూరి రూ. 47, జై శ్రీరామ్ (నంద్యాల సోనా) రూ. 82 చొప్పున విక్రయించాలని స్పష్టం చేశారు. ప్రతి బియ్యం దుకాణం, మిల్లుల వద్ద ధరల పట్టిక తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సూచించారు. అధిక ధరలు వసూలు చేయడం, తూకాల్లో మోసాలకు పాల్పడటాన్ని అరికట్టేందుకు పౌరసరఫరాలు, తూనికలు కొలతలు, విజిలెన్స్, జీఎస్టీ శాఖల అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలకు నాణ్యమైన బియ్యాన్ని సరసమైన ధరలకు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని జాయింట్ కలెక్టర్ తెలిపారు.



పిల్లల్లో న్యూమోనియా నివారణకు చర్యలు.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో ఐదేళ్లలోపు చిన్నారుల్లో న్యూమోనియా వ్యాధి



నివారణ, నియంత్రణ లక్ష్యంగా జిల్లాలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా నవంబరు 12 నుంచి 2027 ఫిబ్రవరి 28 వరకు ఎస్ఏఏఎన్ఎస్ కార్యక్రమాన్ని అమలు చేయనున్నారు.ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని తల్లిదండ్రులకు న్యూమోనియా లక్షణాలు, వ్యాధి నివారణ పద్ధతులపై అవగాహన కల్పించనున్నారు. ముఖ్యంగా చిన్నారుల్లో దగ్గు, జ్వరం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు వంటి లక్షణాలను గుర్తించి సకాలంలో వైద్య చికిత్స అందించేలా చర్యలు చేపట్టనున్నారు. వైద్యులు, నర్సులు, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది సమన్వయంతో ప్రజలకు అవగాహన కల్పించనున్నారు. చిన్నారులకు సరైన పోషకాహారం, తల్లిపాలు, టీకాలు అందించడం ద్వారా న్యూమోనియా ముప్పును తగ్గించవచ్చని వైద్య ఆరోగ్య శాఖ సూచిస్తోంది. వ్యాధి లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలని సూచించారు.

జడ్పీ చైర్మన్ పదవి కురువ కులస్తులకే కేటాయించాలి.

ఆదోని (పల్లె వెలుగు): ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆదోని మండలం నుంచి జడ్పీటీసీగా విజయం సాధించిన కురువ శంకరమ్మకు జిల్లా పరిషత్ చైర్మన్ పదవిని కేటాయించాలని కురువ బీసీ సాధికారిక కమిటీ సభ్యుడు, కురువ సంఘం మండల అధ్యక్షుడు చాగి మల్లికార్జునరెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కురువ సామాజిక వర్గానికి చెందిన శంకరమ్మ జడ్పీటీసీగా విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కురువ సామాజిక వర్గానికి రాజకీయంగా సముచిత ప్రాధాన్యత కల్పించేందుకు జిల్లా పరిషత్ చైర్మన్ పదవిని కురువ కులస్తులకే కేటాయించాలని కోరారు. కురువ సామాజిక వర్గం అభివృద్ధి, రాజకీయ ప్రాతినిధ్యం కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కురువ వర్గానికి ప్రజలు అందించిన మద్దతును గుర్తించి, శంకరమ్మకు జడ్పీ చైర్మన్ పదవి కల్పించాలని చాగి మల్లికార్జునరెడ్డి కోరారు.

డ్రగ్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయం కొత్త భవనంలోకి మార్పు.



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల జిల్లా ఔషధ నియంత్రణ అధికారి, డ్రగ్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయాన్ని నూతన భవనంలోకి మార్చినట్లు డ్రగ్ ఇన్‌స్పెక్టర్ డాక్టర్ పి. హనుమన్న గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అక్టోబర్ 28 నుంచి కార్యాలయ కార్యకలాపాలు నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలోని కంటి విభాగం పక్కన ఉన్న నూతన భవనంలో కొనసాగుతున్నాయని వెల్లడించారు. జిల్లాలోని మెడికల్ షాపుల నిర్వాహకులు, ఔషధ వ్యాపారులు, ప్రజలు లైసెన్సులు, వినతులు, ఇతర అధికారిక పనుల నిమిత్తం పాత కార్యాలయానికి వెళ్లకుండా ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలోని నూతన జిల్లా ఔషధ నియంత్రణ కార్యాలయాన్ని సంప్రదించాలని డాక్టర్ పి. హనుమన్న సూచించారు.

కీళ్ల శస్త్రచికిత్సల్లో యశోద విప్లవం, రోబోటిక్ వైద్యంలో యశోద హైటెక్ సిటీ నవశకం

రాజమండ్రి, నవంబర్ 12పల్లె వెలుగు వైద్య నిష్ణాతులైన వైద్యుల కలయికతో పునర్జన్మ ప్రసాదిస్తున్నామని ఆయన వివరించారు. రాజమహేంద్రవరంలోని స్వాధిష్ఠ హోటల్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యాయామ చికిత్సలతో పనిలేకుండానే మోకాలు, భుజం కీళ్ల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతూ కీళ్ల శస్త్రచికిత్సల్లో సరికొత్త విప్లవానికి నాంది పలికామన్నారు. తన ఇరవై ఐదేళ్ల వైద్య ప్రస్థానంలో పన్నెండు వేలకు పైగా భారీ శస్త్రచికిత్సలను విజయవంతంగా పూర్తి చేసినట్లు ఆయన వెల్లడించారు. ప్రస్తుతం యశోద ఆసుపత్రిలో తొంభై శాతం మోకాలి మార్పిడి శస్త్రచికిత్సలు పూర్తిగా రోబోటిక్ సాంకేతికతతోనే జరుగుతున్నాయని డాక్టర్ ప్రభాత్ లక్కిరెడ్డి స్పష్టం చేశారు. దీని ద్వారా కచ్చితత్వంతో కూడిన అద్భుతమైన ఫలితాలు వస్తున్నాయన్నారు. క్రీడాకారులకు తరచుగా ఎదురయ్యే గాయాలకు కనీస కోతతో సూక్ష్మ రంధ్రాల ద్వారా శస్త్రచికిత్సలు చేస్తున్నామని తెలిపారు. గతంలో విఫలమైన కండర బంధన శస్త్రచికిత్సలను పునరుద్ధరించడంతో పాటు, పదేపదే తొలగిపోయే భుజం కీలు సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడంలో తమ వైద్య బృందం ప్రత్యేక నైపుణ్యం సాధించిందన్నారు. సాధారణంగా కీళ్ల శస్త్రచికిత్సల తర్వాత నెలల తరబడి వ్యాయామ చికిత్స అవసరమని, కానీ తమ అధునాతన వైద్య విధానాల వల్ల ఆ అవసరం లేకుండానే రోగులు త్వరగా కోలుకుంటున్నారని వివరించారు. దీనివల్ల క్రీడాకారులు అతి తక్కువ సమయంలోనే మైదానంలోకి అడుగుపెడుతున్నారని తెలిపారు. కీళ్ల సమస్యలతో బాధపడేవారు మెరుగైన వైద్య సలహాలు, ముందస్తు అనుమతి కోసం 040 4567 4567 నంబరులో సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ హైటెక్ సిటీ మార్కెటింగ్ విభాగం ప్రతినిధి జి. సంతోష్ కుమార్ శర్మ, మార్కెటింగ్ నిర్వాహకులు కురడా సతీష్, మార్కెటింగ్ సీనియర్ కార్యనిర్వాహకులు సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు



కోలమూరు సర్పంచ్ అభ్యర్థిగా పిన్నమరెడ్డి ఈశ్వరుడు

కూటమి తరఫున పేరును ప్రకటించిన గోరంట్ల బుచ్చయ్య చౌదరి

కొంతమూరు, నవంబర్ 12 పల్లె వెలుగు రాజమహేంద్రవరం రూరల్ మండలం కోలమూరు గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా కూటమి తరఫున పిన్నమరెడ్డి ఈశ్వరుడి పేరును రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు గోరంట్ల బుచ్చయ్య చౌదరి ప్రకటించారు. రూరల్ మండలం కొంతమూరు గ్రామంలో ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ సమన్వయంతో ముందుకు సాగుతున్నాయని వెల్లడించారు. రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ మేయర్ అభ్యర్థి ఎంపికపై కూటమి పార్టీల మధ్య చర్చలు కొనసాగుతున్నాయని, త్వరలోనే దీనిపై స్పష్టత వస్తుందని తెలిపారు. మేయర్ స్థానం బీజేపీకి దక్కే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని పేర్కొన్నారు. బీజేపీ తరఫున ఎవరిని అభ్యర్థిగా ప్రకటించినా కూటమి నిర్ణయానికి కట్టుబడి ఉంటామని స్పష్టం చేశారు. మేయర్ అభ్యర్థి విషయంలో ఇప్పటికే పార్టీ పొలిట్‌బ్యూరోలో తన అభిప్రాయాన్ని వెల్లడించినట్లు చెప్పారు. నగరంలోని డివిజన్ల వారీగా టీడీపీ, జనసేన, బీజేపీ మధ్య సీట్ల



సర్దుబాటుపై చర్చలు జరుగుతున్నాయని, ఏ పార్టీకి ఎన్ని డివిజన్లు కేటాయించాలనే అంశంపై ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదన్నారు. రూరల్ మండలంలో ఎంపీపీ పదవిని టీడీపీ తీసుకున్నామని, పంచాయతీల్లో మాత్రం పార్టీల మధ్య సీట్లను పరస్పర అంగీకారంతో పంచుకున్నామని వివరించారు. డిప్యూటీ మేయర్ పదవిపై మేయర్ ఎన్నిక అనంతరం చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఎన్డీఏ



కూటమిలో ఎలాంటి విభేదాలు లేవని, మూడు పార్టీల నాయకులు ఐక్యంగా పనిచేస్తున్నారని గోరంట్ల పేర్కొన్నారు. స్థానిక ఎన్నికల్లో మిత్రధర్మాన్ని పాటిస్తూ జనసేనకు కేటాయించిన స్థానాల్లో టీడీపీ అభ్యర్థులకు మద్దతు ఇస్తుందని చెప్పారు. రాజ్యాంగబద్ధ పాలనకు కూటమి కట్టుబడి ఉందని, కులమతాలు, ప్రాంతాల మధ్య విభేదాలు సృష్టించే రాజకీయాలకు ప్రజలు తగిన సమాధానం చెప్పాలని అన్నారు. సోషల్ మీడియా వేదికగా వ్యక్తిగత ప్రతిష్ఠను దెబ్బతీసే తప్పుడు ప్రచారాలకు దూరంగా ఉండాలని సూచించారు. కూటమి ఐక్యతను కాపాడుకోవడం ప్రతి కార్యకర్త బాధ్యతగా పేర్కొన్నారు

పోలవరం జిల్లాలో 12 మండలాల్లో ఎంపీపీ పెదవులు ఎవరికి దక్కుతుందో...!!

పోలవరం, నవంబర్ 12 పల్లె వెలుగు జిల్లాలో



మండల పరిషత్ అధ్యక్షులు, ఉపాధ్యక్షుల ఎన్నికకు రాష్ట్ర ఎన్నికల సంఘం మంగళవారం నోటిఫికేషన్ జారీ చేయడంతో ఎంపీపీ పదవులను దక్కించుకునేందుకు ఆశావహులు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. వచ్చే గురువారం ఈ ఎన్నికలు జరగనున్నాయి. జిల్లాలోని పన్నెండు మండలాల్లో మొత్తం నూట ఒక్క ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. వీటిలో కూటమి యాభై రెండు స్థానాలు, వైఎస్సార్సీపీ నలభై ఒకటి స్థానాల్లో గెలుపొందాయి. వైఎస్సార్సీపీకి మద్దతుగా ఉండే సీపీఎం ఐదు స్థానాలు గెలుచుకోగా, సీపీఐ, కాంగ్రెస్, స్వతంత్ర అభ్యర్థులు ఒక్కో స్థానంలో విజయం సాధించారు. ప్రధాన పార్టీలైన టీడీపీ నలభై, వైఎస్సార్సీపీ నలభై ఒకటి స్థానాలు కైవసం చేసుకోవడంతో ఎంపీపీల ఎంపిక సర్వత్రా ఆసక్తి రేపుతోంది. మారేడుమిల్లి మండలంలో ఉన్న ఆరు ఎంపీటీసీ స్థానాల్లో వైఎస్సార్సీపీ ఐదుగురు, జనసేన నుండి ఒకరు గెలుపొందారు. ఇక్కడ ఎంపీపీగా దొరచింతలపాలెం, గుజ్జుమామిడివలస ఎంపీటీసీలు తుంబుడు లత, బచ్చెల సూర్యచక్రవర్తిలలో ఒకరికి అవకాశం దక్కనుంది. దేవీపట్నం మండలంలోని ఎనిమిది స్థానాల్లో టీడీపీ మూడు, జనసేన రెండు కలుపుకుని కూటమి ఐదు స్థానాలు, వైఎస్సార్సీపీ మూడు స్థానాలు దక్కించుకున్నాయి. దీంతో ఎంపీపీ పదవి కూటమికి దక్కడం ఖాయమైంది. ఇక్కడ పాముగండి, శరభవరం ఎంపీటీసీలు కోసు బాపనమ్మ, తుర్రం లక్ష్మి ప్రసన్నలలో ఒకరికి అవకాశం ఉంది. గంగవరం మండలంలో టీడీపీ రెండు, బీజేపీ ఒకటి కలిపి కూటమి మూడు స్థానాలు సాధించగా, వైఎస్సార్సీపీ మూడు, ఒక స్వతంత్ర అభ్యర్థి గెలుపొందారు. స్వతంత్ర అభ్యర్థి మద్దతుతో బీజేపీకి చెందిన లోతా సత్యవతికి ఎంపీపీ పదవి దాదాపు ఖరారైనట్లు సమాచారం. ఎటపాక మండలంలోని పన్నెండు ఎంపీటీసీ స్థానాల్లో వైఎస్సార్సీపీ నాలుగు, టీడీపీ నాలుగు, జనసేన, సీపీఎం, సీపీఐ, కాంగ్రెస్ తలా ఒక స్థానంలో గెలుపొందాయి. ఇక్కడ కూటమికి ఐదు స్థానాలు ఉండగా, వైఎస్సార్సీపీ ఇతర పార్టీలతో కలిపి ఏడు స్థానాలు సాధించే అవకాశాలు ఉన్నాయి. దీంతో వైఎస్సార్సీపీకి చెందిన కాకా కామేశ్వరి ఎంపీపీ పదవి ఆశిస్తున్నారు. రాజవొమ్మంగి మండలంలోని పదకొండు స్థానాల్లో టీడీపీ ఎనిమిది, వైఎస్సార్సీపీ మూడు సాధించాయి. ఇక్కడ ఎమ్మెల్యే శిరీషాదేవి తల్లి కృష్ణవేణి, తమదాల సరస్వతిలలో ఒకరు ఎంపీపీ కానున్నారు. అడ్డతీగలలోని పదకొండు స్థానాల్లో టీడీపీ ఏడు, వైఎస్సార్సీపీ నాలుగు దక్కించుకోగా, టీడీపీకి చెందిన జె వెంకటరమణారెడ్డి ఎంపీపీగా ఏకగ్రీవమయ్యారు. వై.రామవరం మండలంలోని నాలుగు స్థానాల్లో టీడీపీ మూడు, వైఎస్సార్సీపీ ఒకటి సాధించాయి. ఇక్కడ టీడీపీ నుండి గెలిచిన ముగ్గురూ ఎంపీపీ పదవి ఆశిస్తుండటంతో అధిష్టానం నిర్ణయం కీలకం కానుంది. గుర్తేడులోని నాలుగు స్థానాల్లో వైఎస్సార్సీపీ మూడు, టీడీపీ ఒకటి గెలుచుకున్నాయి. వైఎస్సార్సీపీకి చెందిన సాదల రాధమ్మ, పల్లాల బసవరెడ్డి ఎంపీపీ కోసం ప్రయత్నిస్తున్నారు. చింతూరులోని పన్నెండు స్థానాల్లో వైఎస్సార్సీపీ పది సాధించగా, టీడీపీ, బీజేపీ ఒక్కో స్థానంలో గెలుపొందాయి. ఇక్కడ వైఎస్సార్సీపీకి చెందిన చిచ్చడి మురళి ఎంపీపీగా దాదాపు ఖరారయ్యారు. కూనవరం మండలంలోని ఎనిమిది స్థానాల్లో టీడీపీ నాలుగు, జనసేన రెండు, సీపీఎం రెండు సాధించాయి. పోచవరం ఎంపీటీసీ కవులూరి రమణ ఎంపీపీగా ఏకగ్రీవమయ్యారు. వరరామచంద్రాపురంలో ఏడు స్థానాలకు వైఎస్సార్సీపీ మూడు, సీపీఎం రెండు సాధించాయి. టీడీపీ, జనసేన చెరో స్థానం గెలుచుకున్నాయి. సీపీఎం మద్దతుతో కూటమి నుంచి గొంది చంద్రయ్య ఎంపీపీగా ఎన్నికయ్యేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి

తాళ్లపూడిలో వైభవంగా అన్నదాన భిక్ష..

సేవా కార్యక్రమాలకు, పలువురు ప్రముఖుల అభినందనల వెల్లువ

తాళ్లపూడి, నవంబర్ 12 పల్లె వెలుగు అయ్యప్ప స్వామి మండల దీక్షల నేపథ్యంలో స్వాములకు, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్నదాన భిక్ష కార్యక్రమం దిగ్విజయంగా కొనసాగుతోంది. సింహాద్రి జనార్దన్ రావు పుట్టినరోజును పురస్కరించుకుని ఈ బృహత్తర అన్నదాన కార్యక్రమాన్ని భారీ ఎత్తున ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సింహాద్రి జనార్దన్ రావు ఈ సేవా కార్యక్రమాలను ప్రత్యేకంగా అభినందించారు. సేవే పరమావధిగా సాగుతున్న ఈ కార్యక్రమంలో భక్తులు, స్వాములు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నారు. స్థానిక ఆలయ ప్రాంగణంలో నలభై ఎనిమిది రోజుల పాటు సాగే ఈ మండల దీక్షల అన్నదాన కార్యక్రమంతో పరిసరాలన్నీ ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. ఉదయం నుంచి జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం ఈ అన్నదాన ప్రక్రియను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి అత్యంత భక్తిశ్రద్ధలతో స్థానికులు, భక్తులు విచ్చేసి స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. భక్తుల రద్దీకి అనుగుణంగా అన్నదాన శిబిరంలో నిర్వాహకులు అన్ని వసతులు కల్పించారు. దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ఆర్థిక తోడ్పాటు అందించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. తాళ్లపూడిలో ఈ కార్యక్రమాలు దిగ్విజయంగా జరుగుతున్నాయి. ఈ పవిత్ర కార్యక్రమానికి ఆర్థిక సహకారం అందించిన దాతల కుటుంబ సభ్యులపై ఆ అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ నిండుగా ఉండాలని నిర్వాహకులు, తోటి స్వాములు మనసారా ఆకాంక్షించారు. కేదార్ గురుస్వామి, మైగాపులు సత్యనారాయణ గురుస్వాముల ఆధ్వర్యంలో జరిగిన శరణు ఘోషతో ఆలయ ప్రాంగణం మార్మోగింది.





భారీగా తరలివచ్చిన భక్తులతో, స్వామియే శరణం అయ్యప్ప నామస్మరణతో గుడి అంతా ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరిసింది

కూటమి పార్టీల గోకవరం సర్పంచ్ అభ్యర్థిగా

గాజింగం వల్లీదేవి సత్తిబాబును ఎంపిక చేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

గోకవరం, నవంబర్ 12 పల్లె వెలుగు) కూటమి పార్టీల గోకవరం సర్పంచ్ అభ్యర్థిగా గాజింగం వల్లీదేవి సత్తిబాబును ఎంపిక చేసినట్లు కూటమి పార్టీల నాయకులు తెలియజేశారు. గోకవరం తహసీల్దార్ కార్యాలయం ఎదురుగా ఉన్న టీడీపీ


కూటమి పార్టీల గోకవరం సర్పంచ్ అభ్యర్థిగా గాజింగం వల్లీదేవి సత్తిబాబు



మండల కార్యాలయంలో టీడీపీ గోకవరం టౌన్ కన్వీనర్ పైలా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో టిడిపి కూటమి నాయకులు విలేకరులు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కాకినాడ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ కూటమి నాయకులు ఏకస్తులై గోకవరం సర్పంచ్ అభ్యర్థిగా గాజింగం వల్లీదేవి సత్తిబాబును కూటమి ఇతర అభ్యర్థులు ఎవరైనా కూటమి సర్పంచ్ అభ్యర్థిగా చెప్పుకున్న గోకవరం ప్రజలు ఎవ్వరు నమ్మవద్దన్నారు. కూటమి పార్టీల గోకవరం సర్పంచ్ అభ్యర్థిగా గాజింగం వల్లీదేవి సత్తిబాబును ప్రకటించారన్నారు. టిడిపి జనసేన బిజెపి కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు అందరూ గాజింగం వల్లీదేవి సత్తిబాబును సర్పంచ్ అభ్యర్థిగా ప్రచారం చేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి గునిపే భరత్, మాజీ జెడ్పీటీసీ పాలూరి బోసు బాబు, ఎంపీటీసీ ఆచంట రాజు, మేడిశెట్టి వీరబాబు, మరిడిరాజు, మిందీ నరేంద్ర, గోపినాథ్ గుప్త, వీరలంకపల్లి రాజు, పసుమర్తి బుజ్జి, భావన పోసియ్య , తదితరులు పాల్గొన్నారు

రాజమహేంద్రవరం వైద్య కళాశాలలో ప్రపంచ న్యుమోనియా దినోత్సవం

రాజమహేంద్రవరం, నవంబర్ 12 పల్లె వెలుగు ప్రపంచ న్యుమోనియా దినోత్సవాన్ని


ప్రపంచ న్యుమోనియా దినోత్సవాన్ని పురస్కరించుకుని, ప్రభుత్వ వైద్య కళాశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం..

పురస్కరించుకుని గురువారం స్థానిక ప్రభుత్వ వైద్య కళాశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.ఎస్. రాజు అధ్యక్షతన జరిగిన సదస్సులో ఆయన మాట్లాడుతూ, న్యుమోనియా ముఖ్యంగా ఐదేళ్లలోపు పిల్లలు, వృద్ధులు, రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారికి ప్రాణాపాయమని తెలిపారు. ప్రభుత్వ టీకాల కార్యక్రమంలోని పీసీవీ టీకా, పోషకాహారం, తల్లిపాలు, పరిశుభ్రతతో వ్యాధిని నివారించవచ్చన్నారు. వైద్య విద్యార్థులు కేవలం సేవలకే పరిమితం కాకుండా పరిశోధనలపై దృష్టి పెట్టాలని, తుమ్మేటప్పుడు ముంజేతిని అడ్డుపెట్టుకోవడం ద్వారా వ్యాధి వ్యాప్తిని అరికట్టవచ్చని సూచించారు. పీడియాట్రిక్స్ విభాగాధిపతి డాక్టర్ మోహన్ చందన్ మాట్లాడుతూ, వేగంగా శ్వాస తీసుకోవడం, ఛాతీ లోపలికి లాగబడటం, జ్వరం తదితర లక్షణాలను నిర్లక్ష్యం చేయరాదని, తొలిదశలో గుర్తిస్తే ప్రాణాలు కాపాడవచ్చని వివరించారు. పీడియాట్రిక్స్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఝాన్సీ పద్మ శిశువులకు ఆరు నెలల వరకు తల్లిపాలు, ఆ తర్వాత తగిన అనుబంధ ఆహారం ఇవ్వాలన్నారు. పీడియాట్రిక్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బిందు మాధవి మాట్లాడుతూ, విటమిన్ ఏ, మీజిల్స్ టీకాలు వేయించాలని, యాంటీబయాటిక్స్ విచక్షణా రహితంగా వాడొద్దని సూచిస్తూ ఆశా, అంగన్‌వాడీలకు అవగాహన కల్పించారు. కమ్యూనిటీ మెడిసిన్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సురేంద్ర మాట్లాడుతూ, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత ముఖ్యమన్నారు. అరవై ఏళ్లు దాటినవారు వైద్యుల సలహాతో వ్యాక్సిన్ తీసుకోవచ్చని, ఫ్రంట్‌లైన్ వర్కర్స్ ద్వారా ప్రజలను చైతన్యపరచాలని తెలిపారు. కమ్యూనిటీ మెడిసిన్ ప్రొఫెసర్ డాక్టర్ బి. శ్రీనివాస్ నాయక్ పీసీవీ ప్రాధాన్యతను వివరిస్తూ, గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో అపోహలు తొలగించాలన్నారు. ఫోరెన్సిక్ మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ రమేష్ బాబు మాట్లాడుతూ, వ్యాధిని నిర్లక్ష్యం చేయడం ప్రమాదకరమని, ప్రజల్లో అవగాహన పెంపొందించడం ప్రతి వైద్యుని సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ దుర్గాప్రసాద్, వివిధ విభాగాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు. ఆరు నెలల వరకు తల్లిపాలు ఇవ్వడం, ప్రభుత్వ టీకాలు వేయించడం, పీసీవీ టీకా వాడకం, చేతులు శుభ్రంగా కడుక్కోవడం, ఇంట్లో పొగరహిత వాతావరణం, శ్వాస ఇబ్బంది ఉంటే వెంటనే ఆసుపత్రికి వెళ్లడం వంటి జాగ్రత్తలను ప్రతి ఒక్కరూ విధిగా పాటించాలని ఈ సదస్సులో పాల్గొన్న వైద్య విద్యార్థులు సూచించారు.

ఎంపీపీ, జెడ్పీ అధ్యక్ష, ఉపాధ్యక్షులు కో- అప్టేట్ సభ్యుల ఎన్నికల షెడ్యూల్ విడుదల

రాజమండ్రి, నవంబర్ 12 పల్లె వెలుగు


జిల్లా కలెక్టర్, కీర్తి చేకూరి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు తూర్పుగోదావరి జిల్లాలో మండల ప్రజా పరిషత్ (ఎంపీపీ), జిల్లా పరిషత్ (జెడ్పీ) కో-ఆప్టెడ్ సభ్యులు, అధ్యక్ష, ఉపాధ్యక్షులు, చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్ ఎన్నికల నిర్వహణకు షెడ్యూల్ విడుదల చేసినట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కీర్తి చేకూరి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వచ్చే గురువారం జిల్లాలోని మండల ప్రజా పరిషత్‌లలో, వచ్చే శుక్రవారం జిల్లా పరిషత్‌లో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయనున్నారు. మండల ప్రజా పరిషత్ సభ్యులకు ఈ శనివారం లోగా ఫారం-టు ద్వారా సమావేశ నోటీసులు అందజేస్తారు. వచ్చే గురువారం ఉదయం పది గంటలలోపు కో-ఆప్టెడ్ సభ్యుల ఎన్నికకు నామినేషన్లు స్వీకరిస్తారు. ఉదయం పది గంటల నుంచి మధ్యాహ్నం పన్నెండు గంటల వరకు నామినేషన్ల పరిశీలన నిర్వహించి, పన్నెండు గంటలకు అర్హత కలిగిన నామినేషన్ల జాబితాను ప్రకటిస్తారు. మధ్యాహ్నం ఒంటిగంట లోపు ఉపసంహరణకు అవకాశం కల్పిస్తారు. అనంతరం ఒంటిగంటకు ప్రమాణ స్వీకారం, కో-ఆప్టెడ్ సభ్యుల ఎన్నిక, అదే రోజు మధ్యాహ్నం మూడు గంటలకు ఎంపీపీ అధ్యక్ష, ఉపాధ్యక్షుల ఎన్నిక నిర్వహిస్తారు. జెడ్పీటీసీ సభ్యులకు ఈ శనివారం లోగా ఫారం-సిక్స్ ద్వారా జిల్లా కలెక్టర్ నోటీసులు జారీ చేస్తారు. వచ్చే శుక్రవారం ఉదయం పది గంటలలోపు కో-ఆప్టెడ్ సభ్యుల ఎన్నికకు నామినేషన్లు స్వీకరిస్తారు. ఉదయం పది గంటల నుంచి మధ్యాహ్నం పన్నెండు గంటల వరకు పరిశీలన, పన్నెండు గంటలకు జాబితా ప్రకటన, ఒంటిగంట లోపు ఉపసంహరణ ప్రక్రియ చేపడతారు. ఒంటిగంటకు ప్రమాణ స్వీకారం, కో-ఆప్టెడ్ సభ్యుల ఎన్నిక, మధ్యాహ్నం మూడు గంటలకు జెడ్పీ చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్ ఎన్నిక నిర్వహిస్తారు. ఈ ఎన్నికలను ప్రత్యక్షంగా ఎన్నికైన సభ్యుల చేతులెత్తే పద్ధతిలో నిర్వహిస్తారు. రాజకీయ పార్టీలు జారీ చేసే విప్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు భారతీయ నాగరిక్ సురక్ష సంహిత (బీఎన్ఎస్ఎస్) ప్రకారం సెక్షన్ ఒకటి ఆరు మూడు అమలు చేసి పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తారు. సమావేశ ప్రాంగణాల వద్ద అనధికార వ్యక్తుల ప్రవేశాన్ని నిరోధిస్తారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా జరిగేలా సీసీ కెమెరాలు, పూర్తిస్థాయిలో వీడియోగ్రఫీ ఏర్పాటు చేస్తున్నామని, ప్రజాప్రతినిధులు, అధికారులు సహకరించాలని కలెక్టర్ కీర్తి చేకూరి కోరారు

పిల్లల భవిష్యత్తుకు తొలిమెట్టు అంగన్‌వాడీ కేంద్రాలు

కిర్లంపూడి, నవంబర్ 12 పల్లె వెలుగు సమీకృత శిశు అభివృద్ధి పథకం పరిధిలోని కిర్లంపూడి మండల పరిషత్ పాఠశాలలో అంగన్‌వాడీ కార్యకర్తలకు ఐదు రోజుల పాటు నిర్వహించిన "పోషణ్ భీ పఢాయీ భీ" శిక్షణ కార్యక్రమం మంగళవారం ఘనంగా ముగిసింది. ఈ ముగింపు వేడుకలకు జిల్లా బాలల సంరక్షణ అధికారి వెంకటరావు, దత్తత అధికారి శ్రీనివాస్, బాలల సంక్షేమ సంఘ సభ్యురాలు దుర్గాదేవి, ప్రత్తిపాడు సీడీపీఓ టి. పద్మావతి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జగ్గంపేట సీడీపీఓ పూర్ణిమ ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా సీడీపీఓ పూర్ణిమ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలు కేవలం పౌష్టికాహారం అందించేవి మాత్రమే కాదని, చిన్నారుల భవిష్యత్తుకు పునాది వేసే తొలి విద్యాలయాలని పేర్కొన్నారు. మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లలకు ఆటపాటలు, కథల ద్వారా నాణ్యమైన పూర్వ ప్రాథమిక విద్యను అందించాలని కార్యకర్తలకు సూచించారు. మూడేళ్ల లోపు పిల్లల్లో వయస్సుకు తగ్గట్టుగా శారీరక, మానసిక, భాషా, సామాజిక అభివృద్ధి దశలను నిరంతరం గమనించాలన్నారు. పిల్లల్లో చూపు, వినికిడి, మాటలు, నడకలో లోపాలు కనిపిస్తే ప్రారంభ దశలోనే గుర్తించి వైద్య నిపుణులకు చూపాలని తెలిపారు. దివ్యాంగుల హక్కుల చట్టం ప్రకారం గుర్తించిన ఇరవై ఒక్క రకాల వైకల్యాలపై ప్రతి కార్యకర్తకు అవగాహన ఉండాలన్నారు. అనంతరం జిల్లా బాలల సంరక్షణ అధికారి వెంకటరావు మాట్లాడుతూ నవంబర్ ఒకటి నుంచి ముప్పై వరకు బాలల హక్కుల ఉత్సవాలు జరుగుతున్నాయని, గ్రామ స్థాయిలో బాలల హక్కులు, భద్రత, విద్య, ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. పోషకాహారంతో ఆరోగ్యం, నాణ్యమైన విద్యతో ఉజ్వల భవిష్యత్తు లక్ష్యంగా సాగిన ఈ శిక్షణ కార్యక్రమం విజయవంతంగా ముగిసిందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు



మహేంద్రవాడ కూటమి సర్పంచ్ అభ్యర్థిగా నారాయణరెడ్డి



అనపర్తి, నవంబర్ 12 పల్లె వెలుగు అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి బలపరిచిన మహేంద్రవాడ గ్రామ కూటమి సర్పంచ్ అభ్యర్థి వెలగల నారాయణరెడ్డికి పలువురు నాయకులు, గ్రామస్తులు గురువారం హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. రానున్న పంచాయతీ ఎన్నికల్లో కూటమి ఉమ్మడి అభ్యర్థిగా బరిలో నిలుస్తున్న ఆయనకు గ్రామ ప్రజలు, రైతులు, యువత నుంచి విశేష మద్దతు లభిస్తోందని స్థానిక నాయకులు పేర్కొన్నారు. గ్రామంలో దీర్ఘకాలికంగా నెలకొన్న మౌలిక సదుపాయాల లేమి, పారిశుద్ధ్య సమస్యల పరిష్కారమే ప్రధాన ధ్యేయంగా నారాయణరెడ్డి పని చేస్తారని గ్రామస్తులు గట్టి నమ్మకంతో ఉన్నారు. ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆశీస్సులతో, కూటమి పక్షాల నాయకుల సమన్వయంతో సర్పంచ్ ఎన్నికల్లో ఆయన ఘన విజయం సాధించి తీరుతారని ధీమా వ్యక్తం చేశారు. అందరి సహకారంతో మహేంద్రవాడను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు విశేష కృషి చేయాలని ఆకాంక్షించారు

కూటమి సర్పంచ్ అభ్యర్థి సురేఖ విస్తృత ప్రచారం

జగ్గంపేట, నవంబర్ 12 పల్లె వెలుగు కాకినాడ జిల్లా జగ్గంపేటలో కూటమి పార్టీలు బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పాండ్రంగి సురేఖ రాంబాబు ఎన్నికల ప్రచారాన్ని గురువారం ఘనంగా ప్రారంభించారు. ముందుగా గ్రామ దేవత రావులమ్మ అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం జగ్గంపేట జడ్పీటీసీగా విజయం సాధించిన జీను మణి బాబుతో పాటు ఐదుగురు ఎంపీటీసీలను ఘనంగా సత్కరించారు. అనంతరం నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రాబోయే ఎన్నికల్లో తనను ఆదరించి సర్పంచ్‌గా గెలిపిస్తే జగ్గంపేట అభివృద్ధికి అన్ని విధాలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఏ సమస్య ఉన్నా తక్షణమే పరిష్కరించి గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుకు నడిపిస్తానని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టీడీపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆశీస్సులతో తన విజయం తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. రాబోయే రెండున్నర సంవత్సరాల్లో అభివృద్ధి, సంక్షేమ పథకాలతో జగ్గంపేటను సుందర గ్రామంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్.వి.ఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, దేవరపల్లి మూర్తి, కొత్త కొండబాబు, పాలచర్ల నాగేంద్ర చౌదరి, ఎంపీటీసీలు రీస్ రమణబాబు, నేదూరి గణేష్, కోడూరి సత్యనారాయణ, కింగం బాబురావు, గుండా శ్రీను, రాయి సాయి, వేములకొండ జోగారావు, పీల మహేష్, నాండ్ల చిరంజీవి, మారిశెట్టి గంగ, కింగం రామకృష్ణ, గెద్దాడ సత్యవేణి, మారిశెట్టి రాధా, దుర్గపు ప్రకాష్, తోలేటి సూర్యనారాయణ, సాంబతుల చంద్రశేఖర్, ముత్యాల సత్యనారాయణ, పలివెల యేసు రాజు, తుమ్మల కిషోర్, బాలాజీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

ఎమ్మెల్యే జ్యోతులను కలిసిన ఎంపీటీసీ నూకరాజు

జగ్గంపేట, నవంబర్ 12 పల్లె వెలుగు శాసనసభ్యులు, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు జ్యోతుల నెహ్రూను గండేపల్లి మండలం కే.గోపాలపురం ఎంపీటీసీ సభ్యులు వేమగిరి నూకరాజు మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. కే.గోపాలపురం ఎంపీటీసీగా అఖండ మెజార్టీతో విజయం



సాధించిన అనంతరం ఆయన ఎమ్మెల్యేను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వేమగిరి నూకరాజు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టీడీపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆశీస్సులతో, స్వర్గీయ అవసరాల బాలసుబ్రహ్మణ్యం కుమారుడు శ్రీనివాస్ నాయకత్వంలో గ్రామంలో టీడీపీ ఎంపీటీసీ అభ్యర్థిగా తాను ఘన విజయం సాధించినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సంపూర్ణ సహకారంతో కే.గోపాలపురం గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తానని ధీమా వ్యక్తం చేశారు. స్థానికంగా ఉన్న ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కే.గోపాలపురం టీడీపీ, జనసేన కూటమి పక్షాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

భక్తిశ్రద్ధలతో మహా అన్నదాన భిక్ష

అయ్యప్ప నామస్మరణతో మార్మోగిన కొయ్యలగూడెం..



కొయ్యలగూడెం, నవంబర్ 12 పల్లె వెలుగు మండల దీక్షల నేపథ్యంలో అయ్యప్ప స్వాములకు, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా నిత్య అన్నదాన భిక్ష కార్యక్రమం అత్యంత వైభవంగా కొనసాగుతోంది. నేదునూరి శ్రీనివాస్, ఆయన భార్య లక్ష్మి దాతలుగా వ్యవహరించి ఈ అన్నదానానికి పూర్తి ఆర్థిక సహకారం అందించారు. శివరామకృష్ణ పుట్టినరోజును పురస్కరించుకుని వారి కుమార్తె ఇందూధార్ ఆధ్వర్యంలో ఈ బృహత్తర మహా అన్నదాన కార్యక్రమాన్ని భారీ ఎత్తున ఏర్పాటు చేశారు. శనివారం ఉదయం నుంచి దేవాలయంలో జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం ఈ అన్నదాన ప్రక్రియను లాంఛనంగా ప్రారంభించారు.నలభై ఆరు రోజుల పాటు నిరవధికంగా సాగే ఈ మండల దీక్షల అన్నదాన ప్రాంగణమంతా అయ్యప్ప స్వాములతో పాటు భారీగా విచ్చేసిన భక్తులతో కోలాహలంగా మారింది. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో స్థానికులు, భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. భక్తుల రద్దీకి అనుగుణంగా అన్నదాన శిబిరంలో నిర్వాహకులు అన్ని వసతులు, సౌకర్యాలు కల్పించారు. దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ఆర్థిక తోడ్పాటు అందించడం పట్ల పలువురు విశేష హర్షం వ్యక్తం చేశారు. సమాజంలో ఇలాంటి సేవలు మరింత మందికి ఆదర్శంగా నిలుస్తాయని వారు కొనియాడారు. పవిత్రమైన ఈ మహా అన్నదాన కార్యక్రమానికి సహకరించిన దాతల కుటుంబ సభ్యులపై, ప్రత్యేకించి నేదునూరి శ్రీనివాస్, లక్ష్మి, శివరామకృష్ణ, ఇందూధార్ లపై ఆ అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ నిండుగా ఉండాలని తోటి స్వాములు, నిర్వాహకులు ఆకాంక్షించారు. భారీగా తరలివచ్చిన భక్తులతో, స్వామియే శరణం అయ్యప్ప నామస్మరణతో కొయ్యలగూడెంలోని గుడి ప్రాంగణం అంతా ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. పటిష్టమైన ఏర్పాట్ల మధ్య దిగ్విజయంగా ఈ కార్యక్రమం కొనసాగుతోంది

Printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No :-9849499960,9059696959 Email id: Palleveluguneews9@gmail.com